ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఉదయం ★ ★ Regd. A-309.

సంపుటి : 3 సంచిక 107 ★ సికిందరాబాద్ 19-1-1963 శనివారం ★ 6 పేజీలు 7 నయా పైసలు

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4—00
100 అం॥ 12 నెలలు	,,	8—00
కంపెనీలు టెండరుకోర్టు నోటీసులు	,,	6—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4—00

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ జోడీ బీడీలు
ముఖ్యమైన రైల్వే స్టేషన్ కోట్లలోను దొరుకును
Manufacturers: GOVERNOR BEEDI FACTORY, MADRAS-12.
DISTRIBUTORS: S.K.బాక్సా. 854, సుభాషరోడు సికందరాబాద్ [A.P.]

రు.1694 కోట్ల ఖర్చుతో '63-64లో ప్రణాళికల నిర్వహణ

ప్లానింగ్ కమిషన్ సూచించినమొత్తానికి జాతీయ అభివృద్ధిమండలి స్థాయీసంఘం ఆమోదం

రాష్ట్రాలలో పథకాలకు 750 కోట్లు కేటాయింపు: వ్యవసాయ, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు అదనపు నిధులు

రక్షణ, ఆర్థిక రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం

న్యూఢిల్లీ, జనవరి 18 (పి. టి ఐ.)

1963-64 సంవత్సర ప్రణాళికా పెట్టుబడిగా ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదించిన 1694 కోట్ల రూపాయల మొత్తాన్ని జాతీయాభివృద్ధి మండలి స్థాయీ సంఘం నేడు ఆమోదించింది.

ఈ మొత్తంలో 944 కోట్ల రూపాయలు కేంద్ర పథకాలకు, 750 కోట్ల రూపాయలు రాష్ట్ర పథకాలకు కేటాయించటం జరిగింది.

కేంద్ర పథకాలకు సంబంధించిన వ్యయం వివరాలను క్రమేపి రూపొందిస్తారు. కాని ప్రస్తుతపు అంచనాలప్రకారం ప్రభుత్వరంగ పరిశ్రమలను కాని 37 కోట్ల రూపాయలు, మిగిలిన మొత్తాన్ని కేంద్రఖజానానుంచి గైకొనడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించిన మీదట ప్లానింగ్ కమిషన్ సలహాదారులు రూపొందించిన రాష్ట్ర ప్రణాళికాపెట్టుబడిలో 400 కోట్ల మేరకు కేంద్ర సహాయం అభిస్తుంది.

రాష్ట్ర ప్రణాళికల పెట్టుబడిగా ప్లానింగ్ కమిషన్ అంచనా వేసిన 750 కోట్ల రూపాయల ప్లానింగ్ కమిషను నిఫార్సుల విద్యుచ్ఛక్తి పథకాల నిమిత్తం అదనంగా కేటాయించిన 58 కోట్ల రూపాయలు, వ్యవసాయం నిమిత్తం అదనంగా మరి20 కోట్ల 50లక్షల రూపాయలుకూడా ఇమిడి ఉన్నాయి.

ప్రణాళికా పథకాల నిమిత్తం విద్యుచ్ఛక్తికి కేటాయించిన 58 కోట్ల రూపాయలుకాక, మిగిలిన పెట్టుబడిలో 292 కోట్ల మేరకు నిధులను తమ వనరులనుంచే సేకరించుకోవడానికి రాష్ట్రాలు అంగీకరించాయి.

1963-64 సంవత్సర ప్రణాళికా కార్యక్రమాలను పూర్తిగా అమలు జరిపే నిమిత్తం చురుకుగా తగు చర్యలు గైకొనాలన్న ప్రతిపాదనను సమావేశంలో పాల్గొన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమర్థించారు.

జాతీయ ఆర్థికవ్యవసను రక్షణ పాటవాన్ని పటిష్టం చేయడానికి అత్యంత ప్రధానమైన పథకాలను మార్చివేసే కేంద్రరాష్ట్ర ప్రణాళికలలో చేర్చడం జరిగిందని ప్లానింగ్ కమిషనుకు చెందినవారొకరు వివరించారు.

ఇవికాక కేంద్ర పాలిత ప్రాంతాలలో అభివృద్ధి ప్రణాళికల ఖర్చులకుగాను మరో 50 కోట్ల రూపాయల కేటాయింపును సంఘం ఆమోదించినది దీనితో 1963-64 సంవత్సరంలో అభివృద్ధి కార్యక్రమాలపై మొత్తం పెట్టుబడి 1144 కోట్ల రూపాయలు అయినవి.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులను దేశించి ప్రసంగిస్తూ ఈ ప్రణాళికలలో

(మిగతా 5వ పేజీలో)

సోమవారంనాడు కోల్వేజీలోకి సమితిదళాల ప్రవేశం

ఎలిజబెత్‌విల్, జనవరి 18 [రాయిటర్] పోంబేకు చివరి ప్రధానబలమైన కేంద్రంగా ఉన్న కోల్వేజీలోకి ఐక్యరాజ్య సమితి దళాలు వచ్చే సోమవారంనాడు ప్రవేశించ గలవని సమితి ప్రతినిధి ఇవాళ ఇక్కడ ప్రకటించారు.

పోంబేకు సమితి ప్రతినిధులకు నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఒప్పందం ప్రకారం కటాంగీస్ కోల్వేజీలోని పారిశ్రామిక కర్మాగారాలను విధ్వంస మొనర్చడానికి పెట్టిన మందుగుండును తొలగించి వేస్తారు.

భారత సైన్యాలు జాడోట్ విల్ కోల్వేజీలకు మధ్యనున్న యెస్ వరకు చేరుకున్నాయి.

తమకు తాముగా ప్రకటించుకొన్న స్వాతంత్ర్యానికి కటాంగా నాయకులు ఈ చర్యతో తిలోదకా లిచ్చినట్లుగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సోమవారం వాటికల్లా ప్రశాంతంగా సమితి సేనలు కోల్వేజీలో ప్రవేశించడానికి వీలు కల్గించే ఒప్పందంపై కటాంగా నాయకుడు పోంబే సమితి అధికార ప్రతినిధులు సంతకాలుచేశారు సమితి సేనలు నేడేకోల్వేజీదళాలో పురోమిసాయి.

కోల్వేజీలోని గనులను యంత్రాగారాలను ధ్వంసం చేసే నిమిత్తం ఇదివరకు సెలకొల్పిన పేలుడు పదార్థాలను కటాంగా సేనలు ఈఒప్పందాన్ని పురస్కరించుకొని తొలగించి వేస్తాయి

కోల్వేజీలోని కటాంగా సేనలు సాయుధబలాలుతమవద్ద ఉన్న ఆయుధాలన్నిటిని సమితి బలాలకు అప్పగిస్తారు. కటాంగా బలాల భద్రతకు సమితి హామీ ఇచ్చింది

కోల్వేజీలో ప్రశాంతంగా సమితి సేనలు ప్రవేశించడానికి వీలుగా తన బలాలకు పోంబే ఉత్తర్వులు జారీచేయడానికి అంగీకరించారు.

ఈ ఒప్పందంపై ఎలిజబెత్‌విల్‌లోని సమితి ప్రధాన సివిలియన్ అధికారి జార్జిమెర్రి సమితి సేనాని జనరల్ ప్రేమానంద్ కూడా సంతకాలు చేశారు

బెల్లం వాయిదా వ్యాపారం నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 18 (పి టి.ఐ.) దేశ వ్యాప్తంగా బెల్లం వాయిదా వ్యాపారాన్ని నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు గెజెట్‌లో నేడు ప్రకటించారు. ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుంది అమలు కావలసి ఉన్న కంట్రాక్టులన్నీ నేడు (1963 జనవరి 18) వ్యాపారం ముగిసిన సమయానికి ఉన్న ధర ప్రకారం ముగించ బడతాయి.

నగరానికి గవర్నర్ తిరిగిరాక

హైదరాబాదు, జనవరి 18 (పి ఎన్ ఎన్.) గవర్నర్ శ్రీ సత్యనారాయణ నేటి మధ్యాహ్నం సర్యటన నుండి రాజధానికి తిరిగి వచ్చారు.

బాధ్యతారహితమైన ప్రసంగం శత్రువుకు సహాస్యాయుధం

సరిహద్దులో చైనాసేనలు అధీన ప్రాంతశ్రేణికి వెనక్కి వెళ్లినవట

ఘనామంత్రి కోసం ఏర్పాటైన విందులో చెన్ యీ ప్రకటన

టోక్యో, జనవరి 18 (ఏ పి.) చైనా, ఇండియా సరిహద్దు ప్రాంతంలో చైనీస్ సేనలన్నిటిని 1959 నవంబర్ 7వ తేదినాటి ఆక్రాంత శ్రేణి వెనక్కి ఉపసంహరించుకోడం జరిగినదని చైనీస్ విదేశాంగమంత్రి చెన్ యీ నేడు అన్నట్టు పెకింగ్ రేడియో ప్రకటించినది.

ఘనా న్యాయమంత్రి కోఫి అసాంతె ఒకసారి అత్తా, గౌరవార్థం ఏర్పాటు చేసినవిందులో మాట్లాడుతూ చెన్ యీ పై ప్రకటన చేశారు.

ఇక పశ్చిమరంగంలో చైనీస్ సేనలు 1959వ నవంబర్ 7వ తేదినాటి అధీన ప్రాంత శ్రేణికి 20 కిలోమీటరు ఉత్తరానికి ఉపసంహరించ బడ్డాయని చెన్ యీ అన్నారు.

కొలంబో మహాసభ ప్రతిపాదనలకు చైనా క్రియాత్మకసుముఖతను ప్రకటించినదని చెన్ యీ అన్నారు. సరిహద్దు సమస్యవాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఇండియా చైనాల మధ్య సంప్రదింపులు ప్రారంభించాలని అయన అన్నారు.

మనప్పు తప్పిందనకోడానికి ఎంతమాత్రం ఆస్కారం లేదు

రక్షణ యత్నం, ఆర్థిక వ్యవస్థాభివృద్ధి కృషి కొనసాగవలసినదేనని ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ జనవరి 18 (పి. టి. ఐ)

చైనీయుల ఉపసంహరణ పోరాటం విరమణ లేక కొలంబో ప్రతిపాదనలు కారణంగా పరిస్థితులలో ఏర్పడే మార్పేదీ ఉండదని ప్రధాని నెహ్రూ నేడు జాతీయాభివృద్ధి మండలి స్థాయీ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా మళ్లీ మన దేశంపైన దండెత్తే అవకాశాన్ని గురించి మాట్లాడుతూ మన దేశంపైన మళ్లీ ప్రత్యక్షంగా దాడిజరుగకున్నా పరోక్షంగా చైనా మనమీదికి చీటికి మాటికి కాలుదువ్వుతూండడం సాగుతూనే ఉంటుందని ప్రధాని అన్నారు.

దేశాన్ని, దేశాభిమానాన్ని, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికి మనం శీఘ్రగతిని బలాన్ని పుంజుకొనే ప్రయత్నాన్ని కొనసాగిస్తూ మన ఆర్థిక వ్యవస్థను కూడా పటిష్టం చేసుకొనవలసిఉన్నదని ప్రధాని అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "బాధలన్నీ తిరిపోయాయని లేదా త్వరలోనే పరిస్థితి అంతా చక్కబడిపోతుందన్న భావం ఏర్పడ్డాక్షణంతో చూసినా సమంజసంకాదని ముఖ్యమంత్రులు ప్రజలకు నొక్కి చెప్పాలి.

మూడు నాలుగు రోజులలోనే, కొలంబో ప్రతిపాదనలమీద పార్లమెంటు ముందు పెడుతున్నాం. తాము చెప్పేవరకు ప్రతిపాదనలను ప్రకటించ వద్దని సంభాళ ప్రధాని తదితరులు కోరారు. కొలంబో ప్రతిపాదనలవల్ల చైనీయులు ఎట్టి వైఖరి నవలంబిస్తూన్నారోనాకు తెలియదు. ఆ ప్రతిపాదనలు గురించి నే నిక్కడ చర్చించను. అందుకిది సమయం సందర్భంకాదు. కాని మీరంతా ఒక్క విషయాన్నిగుర్తించాలని మనవి. చైనీయులు ఉపసంహరణైనా, పోరాట విరమణైనా కొలంబో ప్రతిపాదనలైనా మరేమైనా జరుగనియండి. ప్రస్తుత పరిస్థితిలో మాత్రం మార్పేమీ ఉండదు. ప్రధానమైన విషయం ఒకటి చైనీయులు మన దేశంపైన దాడి చేశారు. ముందు మళ్లీ పోరాటం సాగించకున్నా చీటికి మాటికి కాలుదువ్వుతూ, కవ్విస్తూ ఇబ్బందులు కలుగ జేస్తూనే ఉంటారు.

ప్రత్యక్షంగా పోరాటం సాగించకున్నా పరోక్షంగా మనదేశానికి చైనీయులు ఇబ్బందులు కలుగజేస్తూనే ఉంటారు. అట్లా ఎన్నాళ్ళదాకా సాగుతుంటుందో నేను చెప్పలేను. అట్టి పరిస్థితి చాలాకాలంవరకు సాగవచ్చునని నేను అనుకొంటున్నాను.

మనం యుద్ధోన్మాదులంకాము. యుద్ధంకోసమే యుద్ధాన్ని మనం కోరుకోము. తీరా మళ్ళీ మనపైన దాడిజరిగి మనల్ని మనం రక్షించుకోలేని స్థితిలోఉండే ప్రమాదానికి గురికారాదు. కాబట్టి అన్ని కార్యక్రమాలు కొనసాగవలసిందే. వ్యయ మూ జరుగుతూ ఉండవలసిందే. ప్రజల ఉత్సాహాలు దేశాభిమానాలు అణగారిపోకుండా

(మిగతా 6వ పేజీలో)

(శ్రీ ఆర్. కె. నెహ్రూ మాస్కో చేరిక

మాస్కో, జనవరి 18 (రాయిటర్) భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ సోవియట్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆహ్వానంపైన ఇవాళ మాస్కో చేరుకున్నారని సోవియట్ వార్తా సంస్థ "టాస్" ప్రకటించింది.

సోవియట్ విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి ఇంకా తదితర విదేశాంగ శాఖోద్యోగులు శ్రీ ఆర్. కె. నెహ్రూకు మెరిమెత్యేవో విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పారు.

గెయిట్ స్కెల్ పరిస్థితి ఆందోళన కరం

లండన్ జనవరి 18 (ఏ.యస్.పి.) బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు హ్యూగెయిట్ స్కెల్ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే ఉందని మిడిల్ సెక్స్ ఆస్పత్రి నేటి రాత్రి ప్రకటించింది.

ఇవాళ ఆయన పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందని గెయిట్ స్కెల్ చికిత్స పొందుతున్న ఆస్పత్రి ఆయన ఆరోగ్య స్థితిని గూర్చి జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నది.

గెయిట్ స్కెల్ ప్రాణాలను కాపాడేందుకై కృత్రిమమూత్రి పిండంతో వైద్యులు నేడు నికిత్స చేసారు.

భారత, పాక్ చర్చలలో స్వల్ప పురోగతి:

ప్లెబిసైట్ కు ప్రత్యామ్నాయ మార్గాల పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 18 (పి. టి. ఐ.)

నేడు మూడువరోజుకూడా కొనసాగిన భారత పాకిస్తాన్ మంత్రి వర్గ స్థాయి చర్చలలో కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ప్లెబిసైట్ మార్గమన్న వాదానిదే ఇంకా పైచేయిగా ఉన్నది.

అయితే నేటి చర్చలలో వచ్చిన ఒక చెప్పుకోదగిన పరిణామ మేమటంటే కాశ్మీర్ సమస్యను సంతృప్తి కరంగా పరిష్కరించగలటానికి యితర నిర్మాణాత్మకమైన మార్గాలను అన్వేషించే విషయంపై కూడా చర్చలు జరిగినవి.

ఉభయ ప్రతినిధి వర్గాల నాయకులైన సర్దార్ స్వరణ్ సింగ్, జె.డి.ఎ. భుట్టో నేటి మధ్యాహ్నం సుమారు గంటసేపు తమ తమ సలహాదారులతో సహా సమావేశమై చర్చలు జరిపారు.

అంతకు ముందు సలహాదార్లు ఒక్కొక్కటి 90 నిమిషాలపాటు సాగిన రెండు సమావేశాలు జరిపారు.

రేపు మళ్లీ మంత్రుల స్థాయిలోను సలహాదారుల స్థాయిలోను చర్చలు కొనసాగుతాయి,

రేపు సాయంకాలం ఇక్కడినుండి వెళ్ల వలసిఉన్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గం కార్యక్రమంలో మార్పేమీఉన్న సూచనలు కాన రావడం లేదు.

రేపటి చర్చల అవసరం సయుక్త ప్రకటన విడుదల చేయగలరని భావిస్తున్నారు.

టాటా పవర్ కంపెనీకి 150కిలోవాట్ల జెనరేటర్

న్యూయార్క్, జనవరి 18 (ఎ.పి.) టాటా పవర్ కంపెనీ ఇంటర్నేషనల్ జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీకి 150 వెలకిలో వాట్ల స్టీమ్‌టర్బైన్ జెనరేటర్ కోసం ఆర్డర్ ఇచ్చినట్టు ఆ కంపెనీ నేడు ప్రకటించినది. ఇది ఇండియాలో స్థాపించిన జెనరేటర్లలోకల్లా పెద్దదవుతుంది. దీనిని ట్రాంబేలో స్థాపిస్తారు. వచ్చే సంవత్సరంలో దీనిని సరఫరా చేస్తారు.

చౌ ఎన్-లైతో అతా చర్చలు

టోక్యో, జనవరి 18 ఘనా న్యాయశాఖామంత్రి శ్రీ అతా నిన్న పెకింగ్‌లో చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్-లైతో స్నేహపూర్వక సంభాషణలుజరిపారు. అయితే వారి సంభాషణలను గురించి వివరాలేమీ తెలియలేదు.

టాంగనీకా మంత్రి భారత పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 18, టాంగానీకా ప్రభుత్వ సహకార, సమాజ వికాస శాఖా మంత్రి, శ్రీ జె. ఎస్. రసాంబాలా, టాంగానీకా సమాజవికాస శాఖ కమీషనరు, శ్రీ ఎమ్‌మాయరో కలిసి భారత ప్రభుత్వ అతిథులుగా యీ నెల 21వ తేదీ నుంచి దాదాపు పదిహేను రోజులు పాటు పర్యటన జరుపుతారు.

హోంమంత్రి శాస్త్రితో భుట్టో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 18

పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జె. ఎ. భుట్టో నేడు కేంద్రహోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలసుకుని ఒక అరగంట సేపు ఆయనతో చర్చలు జరిపారు.

ఆదివారంనాడు రష్యన్ వ్యోమగామి నికోలయేవ్ ఢిల్లీరాక

న్యూఢిల్లీ, జనవరి 18 (పి. టి. ఐ.) గత సంవత్సరం వోస్తాక్-3 లో భూమిచుట్టు నాలుగు ప్రదక్షిణాలు చేసిన సోవియట్ రోదసీయాత్రికుడు ఎ. జి నికోలయేవ్ జనవరి 20వ తేదీ నాడు ఢిల్లీకి వస్తున్నారు. ఉదయం 10.25 గంటలకు పాలం విమానాశ్రయానికి చర్చి అదేరోజు సాయంకాలం ఆయన ఇతాలా వెడతాడు.

స్టాక్ హోమ్, జనవరి 17 (ఎ.పి.)

నాలుగుశాతంలోఉన్న డిస్కౌంటు రేటును మూడున్నర శాతానికి తగ్గించడానికి స్వీడిష్ నేషనల్ బ్యాంకు నేడు నిశ్చయించింది. ఈ తగ్గింపు తక్షణ అమలులోకి వస్తుంది.

కొత్త పన్నులద్వారా 100కోట్ల సేకరణ

వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్రంపై అతిగా ఆధారపడరాదని రాష్ట్రాలకు మొరార్జీ సలహా

న్యూఢిల్లీ, జనవరి 18 (పి.టి ఐ)

వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాధన సంపత్తిని గరిష్ట పరిమితిమేరకు సమీకరించవలసినదిగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కోరినట్టు తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికలో మూడవ సంవత్సరమైన 1963-64 ఆర్థిక సంవత్సరం ప్రత్యేకప్రాధాన్యతతోకూడుకొన్నదనీ, ప్రణాళికా లక్ష్యాల సాధనకు ఆ సంవత్సరంలో అత్యధిక పెట్టుబడి అవసరం కాగలదనీ, నేటి సాయంత్రం రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

పన్నులు, రుణాల మూలంగా ఆదాయ అభివృద్ధి కొరకు గత రెండేళ్ళలోవలె వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా కేంద్రం శక్తి వంచన లేకుండా కృషి చేయ కలదని ఆయన హామీయిచ్చారు. అందులో ఎక్కువ భాగం రక్షణ వ్యయంకొరకు ఖర్చు కాగలదనీ, అందుకల్లి ప్రణాళికా పథకాలను అమలు పరచడంలో రాష్ట్రాలు కేంద్ర సహాయంపై ఎక్కువ ఆశపెట్టుకో రాదని చెప్పారు.

అదనపు ఆదాయం కొరకు రాష్ట్రాలు సుమారు వంద కోట్ల మేరకు కొత్త పన్నులు విధించవలసి ఉంటుందని శ్రీ దేశాయ్ సూచించారు.

ఆదాయాభివృద్ధి సమస్యల పై ఆర్థిక మంత్రి రేపటిరోజు కూడా ముఖ్యమంత్రులతో చర్చలు జరుపుతారు.

నేటి సమావేశంలో చర్చజరిగిన మరొక ప్రధానాంశం మద్యనిషేధం సమస్య. ప్రధాని నెహ్రూ హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీ చర్చ సందర్భంలో హాజరుగాఉన్నారు;

మద్యనిషేధంగురించి పునరాలోచనకు తరుణం ఆసన్నమైందని పలువురు ముఖ్యమంత్రులు అభిప్రాయం ప్రకటించినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం అమలులోలేని ప్రాంతాలకు మద్యనిషేధాన్ని విస్తరింపజేయరాదనే భావం వ్యక్తమైంది. అదాయంలో వర్షదేలోటు ప్రధానంకాదనీ, మద్యనిషేధ శాసనాన్ని సమర్థవంతంగా అమలుపరచడం ప్రధానసమస్యకాగలదని కొందరు ముఖ్యమంత్రులు పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

మద్యనిషేధ సమస్యకు సంబంధించి సంతవరకు నాస్తవిక దృక్పథం అవసరించాలని ప్రధాని నెహ్రూ చెప్పారని భావిస్తున్నారు. రేపు సమావేశంలో కూడా యీ సమస్య చర్చకు రాగలదని అంటున్నారు.

ELEPHANT BRAND

ఏనుగు బ్రాండ్ రీబిల్ట్ టైర్లు

* సమ సమైన రోడ్లకు
* సమస్తమైన లోడ్లకు
* సమస్త వాతావరణాలకు

ఏనుగు బ్రాండ్ రీబిల్ట్ టైర్లు అన్నిరోడ్ల మీద. అన్ని లోడ్లక్రింద. అన్ని వాతావరణాలలో కొత్తటైర్ల ఖరీదులో స్వల్ప భాగానికే కొత్త వాటివలె పనిచేసేట్లు గ్యారంటీ ఇవ్వబడినవి!

డెక్కన్ టైర్ రీట్రేడింగ్ కం.
పోస్ట్ బాక్స్ నెం. 123, రాణిగంజ్, సికిందరాబాద్-3
ఫోన్స్: 72677 72733 మరియు 74196
పుత్లీబౌలీ, హైదరాబాద్ ఫోన్: 859
"TYRETREADS".

TYRE TREADS

Manta CT/62-8

గాఢమైన దేశభక్తుడు...
సాహసోపేత మార్గ దర్శి!

సంపూర్ణ స్వరాజ్యసాధనలో నిండియున్న స్వదేశీ నిగర్వత పరిత్రమా దక్షతలో గోల్డన్ టొబాకో కంపెనీయొక్క సృష్టి దానిలభివృద్ధి ఒక రక్షక గీతం నావంగినది. గంభీర భావనంతో ప్రేరేపించబడి, స్వదేశీ పొగాకు పరిత్రమా అవసరాలకుంతో ఆకర్షింపబడి, జాతీయాందోళనాధిక్యతకు పతనైనట్టి - కీర్తి శేషులైన సేఠ్ సర్దీ హెంతీ— సాహసోపేత భారతీయ మార్గదర్శి— 1930 లో ది గోల్డన్ టొబాకో కంపెనీని స్థాపించారు.

ఈ మార్గదర్శి జాతి, సమాజానికి పైనగాక. తన జీవితంలో యున్న త్రప్తి, ధైర్యం, శక్తి నిండుతనికు అంకిత అయిన దక్షిణాయన మనకు పాటు పడ్డాడు. విశ్వం దేశాంగా అయిన దృఢమైన నమ్మకం ఇస్తే, పోరాడవని తీర్మానము, అయినను అంతస్థానమునందు నిలిపినది. ఈ జాతి, ది గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ — భారతదేశమంతా ఇట్టి పరిత్రమల్లో గొప్ప జాతీయ సంస్థ — ఈ సాహసోపేత మేధావియొక్క మార్గదర్శక అభివేశమునకు స్థిరమైన స్ఫూర్తదాయిగా నిలిచి యున్నది.

కీర్తి శేషులైన సేఠ్ సర్దీ హెంతీ

గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి కార్యాలయములు కర్మాగారమును 1944 జనవరి 19 తేదీన విగత కీర్తులైనట్టి తమ స్థాపకుని గౌరవచిహ్నంగా తమ రోజున మూయబడియుండును.

GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.

ప్రకటన కర్తలు:
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి పరిత్రమల్లో గొప్ప జాతీయ సంస్థ.

GT. 51-TEL Greens' Advtg.

పంచాంగం

శనివారం

19 1.1963

శ్రీ శుభకృత్ సంవత్సర పుష్య బహుళ నవమి సాయంత్రం 5-35 వరకు, స్వాతి ఉదయం 11-53 వరకు, వర్జ్యం సాయంత్రం 5-8 మొదలు 6-49 వరకు నవమి తిథి.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు నిలకడ, వ్రత్తి నూలు తేజి నూనె దినుసులు తేజి. అరాలు చురుకుగా ఉండును.

రైతులకు: తిథి మంచిది కాదు మామూలు పనులు చూచుకొనుట మంచిది.

మంచిచెడ్డలు: మీటింగులకు హాజరగుటకు నూతన వ్యక్తులతో వ్యవహరించుటకు, పెట్టుబడులకు, స్థిరాస్తి అగ్రిమెంట్లకు, కోర్టు పనులకు. సౌకర్లతో వ్యవహరించుటకు మంచిది కాదు. సాయంత్రం వ్యాపారములకు కొద్ది అనుకూలత

అదృష్ట సంఖ్యలు - 3-0-8

ఆంధ్రభూమి

శనివారం 19 జనవరి, 1963

అతిగడుసు తీర్మానం

భారత కమ్యూనిస్టు పార్టీ మొన్న ఢిల్లీ నుండి విడుదల చేసిన ప్రకటన స్థూలదృష్టితో చూస్తే అతి అమాయకంగా, దేశభక్తి ప్రపూరితంగా కనబడినా, ప్రధాని నెహ్రూ విధానాలను సమర్థిస్తున్నట్లు ఎలుగెత్తి వివరించినా, లోతుకు వెళ్ళి సూక్ష్మంగా పరిశీలిస్తే కమ్యూనిస్టుల అంతరంగం మారలేదని వ్యక్తమవుతుంది. కొలంబో ప్రతిపాదనల పట్ల ప్రధాని వైఖరిని కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణంగా సమర్థిస్తున్నదట. ఆ ప్రతిపాదనల పట్ల ప్రధాని యింకా ఒక నిర్ణయానికి రాలేదు, వాటిని పార్లమెంటు ముందుంచి పార్లమెంటు అభిప్రాయాన్ని అడుగుతామన్నారు. సదరు ప్రతిపాదన లేమిటో ప్రకటితం కాలేదు. వాటిని చైనా సంపూర్ణంగా అంగీకరించలేదు. పైగా ప్రతిపాదనలలో కొన్ని మార్పులను చైనా నియంతలు కోరుతున్నట్లు తాజా వార్తలు. ఈ అంశాలప్రసక్తిని కమ్యూనిస్టుపార్టీ ఎత్తుకోలేదు. చైనా దుశ్చర్యను అతి సున్నితంగా, నాజూకుగా ప్రస్తావించింది చైనాదు రాక్రమణ వల్ల "విశ్వాసానికి ఆఘాతం" ఏర్పడిందని పేర్కొన్నది. సరియైన వాతావరణంలో చర్చలు జరగాలని ఆశిస్తున్నది.

తీర్మానంలో చైనా సమస్యను అలా దిజ్మాత్రంగా స్పృజించి తక్కిన భాగమంతా పాశ్చాత్య సామ్రాజ్య వాదులనూ, స్వదేశంలోని "అభివృద్ధి నిరోధకులనూ" దుమ్మెత్తి పోయడానికి వినియోగించింది. చైనా ప్రసక్తి దగ్గిర మాత్రం అతి సున్నితమైన మాటలు వస్తాయి; ఎక్కడ లేని నిగ్రహమూ వస్తుంది. "పాశ్చాత్య సామ్రాజ్య వాదులు" అభివృద్ధి నిరోధకులు అనేసరికి- ఓహో! నలేరు పై బండి నడక. ఘాటైన దూషణ గడగడా వచ్చేస్తుంది కాశ్మీర్ సమస్యపై పాశ్చాత్య సామ్రాజ్య వాదులు మనపై అన్యాయమైన ఒత్తిడి తెస్తున్నారట పాశ్చాత్యులయితే సామ్రాజ్య వాదులు: మరి కమ్యూనిస్టు చైనా నియంతలు సామ్రాజ్య వాదులు కారా? కారు కమ్యూనిస్టుల నోటి వెంట అలాంటి మాట ఎన్నడూ రాదు. చైనా ఎప్పుడూ "పీపుల్స్ చైనా" [తక్కిన దేశాలలో "పీపుల్" ఉండదా?]

కమ్యూనిస్టుతీర్మానంలో అతిగడుసుతనం ఎక్కడుంటుందంటే "ప్రధాని నెహ్రూ విధానాలను సమర్థిస్తాము" అంటారు గాని పొరపాటు సైనా ఎప్పుడూ "నెహ్రూ ప్రభుత్వ విధానాలను సమర్థిస్తాము" అనరు! నెహ్రూనూ కేంద్ర ప్రభుత్వాన్నీ విడదీసి మాటాడతారు. ఆ విధంగా విడదీసి మాట్లాడగా మాట్లాడగా ప్రజల మనస్సులలో కూడా అటువంటి భావమే ఏర్పడుతుందని వాళ్ళ ఆశ; ఏర్పడాలని వాళ్ళ ఉద్దేశం. ప్రజాస్వామిక విధానంలో నెహ్రూ వేరూ. నెహ్రూ ప్రభుత్వం వేరూ కానేరదు

కమ్యూనిస్టు పార్టీ తీర్మానాన్ని తరచినకొద్దీ వారి కుటిలత్వం బయట పడుతుంది. ఒక చెంప నెహ్రూను ప్రభుత్వం నుండి విడదీస్తారు. అదే తీర్మాన పాఠంలో వేరొక చోట, తాము "కాంగ్రెసు పార్టీ తోనూ, తక్కిన ప్రజాస్వామికవర్గాలతోనూ" సహకరించి దేశవ్యాప్తంగా "ఐక్య సంఘటిత ప్రచారం" చేస్తారట! అక్కడ మాత్రం ఒక్కసారి "భారత ప్రభుత్వం" అన్నారు. చైనా పట్ల ఇండియా విధానాన్నీ, తటస్థ విధానాన్నీ, శాంతియుత సహజీవనాన్నీ బలపరుస్తారట! "ఐక్య సంఘటన" అని కమ్యూనిస్టులు అన్నప్పుడల్లా నిజమైన ప్రజాస్వామిక పార్టీలు భయపడతాయి. ఐక్య సంఘటన పేరుతో చోటు చేసుకుని క్రమక్రమంగా అరేబియా ఒంటె వలె తక్కిన వారిని గెంటివేయడం. వీలయితే ప్రభుత్వాన్ని పెరటి తోవన చేజిక్కించుకోవడం. చరిత్రలో ఎప్పుడూ వారి మోసపు ఎత్తుగడ, తూర్పు యూరపు దేశాలలో రెండవ ప్రపంచ యుద్ధం తరవాత. "ఐక్యసంఘటన" పేరు మీదుగానే ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అటు పిమ్మట ఛకోస్లవేకియాలో జాన్ మాసరిక్ వంటి ప్రజానాయకులు మేడ కిటికీలలో నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మన దేశంలో ప్రజాస్వామిక పార్టీలకు కూడా కమ్యూనిస్టుల ఐక్యసంఘటన నినాదం అంటే ఏమిటో గడచిన ముప్పయ్యేళ్ళ నుండీ అనుభవపూర్వకంగా తెలుసు!

పంచవర్ష ప్రణాళికల కార్యక్రమాలింకా విస్తృత పరచాలనీ, రక్షణ సామగ్రి ఉత్పత్తిని హెచ్చించాలనీ, భారీ పరిశ్రమలను ఎక్కువ చేయాలనీ తీర్మానంలో ఉంది. ఇవన్నీ విదేశ సహాయం లేనిదే ఎలా సాధ్యపడతాయి? కాని రక్షణాయుధాల విషయంలో విదేశాలపై ఆధారపడరాదని అదే గుక్కలో హెచ్చరిక! తమ వాదాన్ని సమర్థించుకోవడం కోసం ప్రధాని నెహ్రూ వాక్యాలను సందర్భంలో నుండి తీసివేసి ఉదహరిస్తారు.

ఇంతకూ కమ్యూనిస్టు పార్టీ తన దేశభక్తిని నిరూపించుకోవడానికి యింతగా ఎందుకు తాపత్రయ పడుతోంది? గడియ కొక తీర్మానాన్ని దేశం మీదకు ఎందుకు విసురుతోంది? — అంటే ఒక్కటే ఉద్దేశం. నవంబరు 1. 1962 కి పూర్వం తాము ప్రదర్శించిన శోచనీయ దేశ వ్యతిరేక వైఖరిని ప్రజలు మరిచిపోయేటట్లు చేయాలని వాళ్ళ తాపత్రయం. కాని భారత కమ్యూనిస్టు పార్టీలో యింకా ఒక బలీయమైన "చైనా పక్షం కూటం" ఉందని ప్రజలు ఎలా మరిచిపోతారు? ప్రభుత్వం ఎలా విస్మరిస్తుంది? మనిబూసిన

వినాయకుడి వీణ

అత్యవసర పరిస్థితికి అనుగుణంగా ఆలిండియా రేడియో వారు ప్రసారం చేస్తున్న కార్యక్రమాలు సహజంగా కొన్ని జాగుంటున్నాయి, మరికొన్ని జాగుండడం లేదు. న్యూఢిల్లీ అయినా అంతే. హైదరాబాదు అయినా అంతే కొంతవరకూ అది సహజం. ప్రసారం చేసిన ప్రతి కార్యక్రమమూ అమితాకర్షణీయంగా, నిర్దిష్టంగా ఉండాలంటే కష్టం. అదీ కాక యీ మధ్య కొన్ని కార్యక్రమాలు ఆకుకు అందకండా, పోకకు పొందకుండా ఉన్నాయి తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదం అన్నట్లు కేంద్ర ప్రభుత్వంలోని పాలక వర్గంవారి అభిప్రాయాలు ప్రతిఫలిస్తున్నట్లుగా లేవు. రేడియో ప్రచారం ఒక స్థాయిలో నడుస్తూంటే, పాలకవర్గంవారి ప్రకటనలు మరొక స్థాయిలో ఉన్నాయి. పాలసిని నిర్ణయించే అగ్రనాయకులు, ఆయా మంత్రిత్వ శాఖలు, వారితో ఢిల్లీ రేడియో కేంద్ర కార్యక్రమ నిర్ణయాధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి, తదనుగుణంగా ప్రచార కార్యక్రమాలను తయారు చేస్తున్నారో లేదో గాని, ఆ విధానాలు హైదరాబాదు రేడియో కేంద్రం వరకూ వచ్చేసరికి రూపాంతరం చెంది ఆకర్షణను కోల్పోతున్నాయి.

* * *

హైదరాబాదు రేడియో ఒక విచిత్రమైన సంస్థ. అందులోని నిలయవిద్వాంసులు, పౌరాణికులు, తదితర కళాకారులు - అందరూ కార్యక్రమాలను తమ భుజస్కంధాలపైన వేసుకుని, అన్నీ తామే విరచించి, ప్రసారం చేసి సంతృప్తి పొందుతూంటారు. వారిలో ఆకర్షణీయమైన ఒక విశ్వాసం ఉంది అన్ని ప్రక్రియలలోనూ తామే స్వరజ్ఞులమని అనుకోవడంవల్ల, దేశభక్తి గేయాలనుండి నాటికలూ రూపకాల వరకూ అన్నీ తామే విరచించి నిర్వహణ బాధ్యత వహించి ప్రసారం చేస్తూంటారు దేశభక్తి గేయ రచన తామే సాగిస్తారు. తామే సంగీతం కూర్చి ప్రసారం చేస్తారు. ముచ్చటైన మరొక విషయం ఏమంటే, నిర్మాణాత్మక విమర్శలకు కూడా వీరు అతీతులు, "మనమేం చేసే అది ఘనకార్యం" అనే ధోరణిలో హాయిగా "భావంబందొకింత శంక" లేకుండా, తాము బనాయించిన ప్రసారాలు వినిపిస్తారు, ఏమైనా విమర్శలు వస్తే, శ్రోతల ఉత్తరాలు, తమను పొగడుతూ వచ్చినవి-వినిపిస్తారు ఏం చేయడం ?

* * *

అప్పుడప్పుడు లాంఛనప్రాయంగా కొంతమంది రచయితలను సమావేశపరచి అభిప్రాయాలడుగుతారు. అడుగుతారేగాని అసంతృప్తి వెల్లడించిన వారిని, అసలు పట్టించుకోరు. దేశభక్తి గేయాల పేరున చెక్క భజనలవంటి ఘణుతులు వినిపిస్తారు. గేయ రచన అంటే ఎన్నడూ ఎరుగని నిలయ విద్వాంసుడు కూడా హఠాత్తుగా వాగ్గేయకారుడై. "పెద్ద బాలశిక్ష" నీతులవంటి గేయాలను రచించి వాటికి సంగీతాన్ని సమకూర్చి ప్రసారం చేయించినా, కుక్కిన పేనుల్లాగ మనం వినవలసిందేగానితప్పేంచరాదు రేడియోస్టేషనులో ఒక విధమైన "మొనాపలి" బలీయంగా స్థిరపడిపోయింది ఆ "మొనాపలి"ని సడలించే శక్తి ఎవరికీ ఉన్నట్లు లేదు.

* * *

సరే అది చిరకాలంగా పేరుకుపోయిన సమస్య: పోనీ-ఢిల్లీ కార్యక్రమాలను కొన్నింటిని తర్జుమా చేసి వినిపిస్తున్నారు. అవైనా "మొనాపలి" పద్ధతినుండి విముక్తిపొందాయా జనాకర్షకంగా ఉన్నాయా అంటే అదో పెద్దగాథ. "ప్రస్తుతాంశం" అనే కార్యక్రమాన్ని ప్రతి ఉదయమూ వినిపిస్తారు. కిత్తం రాత్రి ఢిల్లీ నుండి వెలువడిన కార్యక్రమానికి తెలుగు తర్జుమా అది. ఆ తర్జుమా చాలా మౌలికంగా ఉంటుంది. చదివే విధానంకూడా యింకా విచిత్రంగా ఉంటుంది. ఆ తర్జుమాపై గాని. చదివే విధానంపై గాని పర్యవేక్షణ ఉన్నట్లు అనిపించదు.

* * *

మొన్న వినిపించిన "ప్రస్తుతాంశం"లో విషయం కమ్యూనిస్టుపైవాళ్లో రచయితలకు, మేధావులకూ భావ స్వాతంత్ర్యం లేదనే అంశాన్ని గురించినది. ఇతివృత్తం బాగానే ఉంది. ఢిల్లీలో నిపుణులెవరో దాన్ని తయారు చేశారు, హైదరాబాదు రేడియో చేసిందల్లా దాని తరుమాను వినిపించడం అదంతా వింటూంటే, సహృదయుడైన శ్రోతలో ఒక జిజ్ఞాస కలుగుతుంది. కమ్యూనిస్టు పైవాళ్లో సంగతి పరే. అందరికీ తెలిసినదే కాని యిక్కడి రచయితలకు, మేధావి వర్గాలకు ఎంతవరకూ భావ స్వాతంత్ర్యం ఉందికనీసం రేడియో శాఖ ఎంతవరకూ మేధావులను, రచయితలను సక్రమంగా వినియోగించుకుంటున్నదా? ఢిల్లీ రేడియో కేంద్రం కొంతవరకూ నయం అత్యవసర పరిస్థితిని పురస్కరించుకుని.

(మిగతా 7వ కాలంలో)

★ విపులాచ పృథ్వీ ★

మహాత్ములు ఈ ప్రపంచంలో భాగికంగా ఉన్నా, లేకపోయినా, మానవాళి విషమపరిస్థితులలో చిక్కుకున్నప్పుడు ఏదో రూపేణా వారికి స్ఫూర్తిని, ధైర్యాన్ని కలిగించి ఆ గడ్డుసమస్యలను ధీరోదాత్తంగా ఎదుర్కొనేటట్లుగా తీర్చిదిద్ద గలుగుతారనడంలో ఎలాంటి సందేహమూ లేదు సరిగ్గా ఇండియా వైనాల మధ్య చెలరేగిన నేటి కల్లోల పరిస్థితులలోనే దేశానికి సరిఅయిన తోవ చూపడానికి అన్నట్టు వివేకానందుని శతజయంత్యుత్సవాలు మొదలవడం అనేది గమనార్హం.

భిన్నత్వంలోని ఏకత్వాన్ని, సర్వ మానవ సోదరభావాన్ని ఎలుగెత్తి అందరి గుండెల్లో నాటుకుపోయేటట్టుగా చాటిన ఆ మహనీయుడు నిజంగా ఏ ఒక్కరిసొత్తూ కాదు విశ్వమాత ప్రియ పుత్రుడు మాత్రమే. అందుకనే రామకృష్ణ మిషనుకీ, మఠానికీ అధిపతియైన స్వామీ మాధవానందజీ. "స్వామీ వివేకానందుడు సర్వ ప్రపంచానికే సంబంధించినవాడు కేవలం మన దేశంలో పుట్టినందువల్ల మన శాయన మీద విశేష హక్కు లేవీ లేవు" అన్నారు నిజమే, ఆయన అలా మన దేశంలో పుటడం మన అదృష్టం మాత్రమే.

అయితే ఆ అదృష్టం అయాచితంగా అనాలోచితంగా లభించినట్లుగా కనిపించడం లేదు. ఎప్పటి కప్పుడు మన దేశంలో అవాంతర పరిస్థితులు ఏర్పడుతూ ఉండడం, హైందవులకే మాయని మచ్చను కలిగించే పరిణామ సమయాలు ఎదురవుతూ ఉండడం, అనాదినుండి పరిపాటయి పోయింది. అలాంటి సమయాల్లో మన జాతి జాతి ఆత్మశక్తి అంతా ఒకే ఒక మహనీయునిలో కేంద్రీకృతమయి పోయిందా అన్నంతగా ఎప్పటి కప్పుడు మహనీయులు కారణ జన్ములుగా ఉద్భవిస్తూ ఉండడం జరుగుతోంది.

అందరిలోకి సామాన్య ప్రజానీకానికి అతీతగ్గ రూపచ్ఛాయ మహనీయులు బుద్ధుడు వివేకానందుడు. గాంధీజీ. ముగ్గురికీ సర్వ ప్రజానీకంమీదా ఒకే అంతు లేని

వి.ఎస్. రమాదేవి

ప్రేమ, తమ మత విశ్వాసాల్ని, నమ్మకాల్ని ప్రజల నుండి విడదీసి బోధించడానికి వారెన్నడూ ప్రయత్నించలేదు. మనిషికి అనంతం లేని మతాన్ని వారు ఉద్ఘాటించ లేదు. మనిషి మనుగడకు, వ్యక్తికి పరిపూర్ణ వికాసానికి అనువుగా వారు మతాన్ని ఎప్పటికప్పుడు స్పష్టీకరించారు. అందుకనే వారు మనుషుల మనస్సులలో గూడుకట్టుకోగలిగారు.

వారి సూక్తులు. వారి ఉపదేశాలు రెండు వేల ఏళ్ళ క్రితానికి అన్వయిస్తాయి ప్రస్తుతానికీ పరిఢవిల్లుతాయి. భవిష్యత్తులోనూ ఇమిడిపోతాయి సర్వజనీనము సర్వకాలీనము అయిన వారి అఖండ శక్తికి తగిన నిరాజనము మనము సమర్పించుకోలేక పోవచ్చు. నలవంక కోమాలుపోగు చందంగా; వారు వెలిగించిన జ్యోతిని అనుసరించి మన జీవితాలను మనం దిద్దుకుంటూ ఉండగలిగితే చాలు.

వివేకానందులు, గాంధీజీ వంటివారు ఎవరినుకూడా ద్వేషించలేదు. వారిది ప్రేమమార్గం. ఆ మార్గాన్నే మనమూ అనుసరిస్తున్నాం. అందుచేతనే మనం వైరి వారిని ద్వేషించడం లేదు. సేవలం వారు జరుపుతున్న దూరగతాన్నే నిరసిస్తున్నాం" అన్నారు.

వైరివారిని ద్వేషించకుండా ఉండి వారి ఒక్కదురాగతాన్నే నిరసించడం సాధ్యమా అనే సందేహం సహజంగా కలగకుండా మానలేదు. కాని దానికి చక్కని సమాధానం వివేకానందులు, గాంధీజీ అనుసరించినమార్గాలే వారు తెల్లవారిని ద్వేషించలేదు. వారు మనల్ని అన్యతంత్రులుగా చేయడాన్ని నిరసించారు. విదేశీ విశ్వాసి అనేవారు లేకుండా అందరూ సర్వ సంపన్నంగా ఉండాలని వాంఛించారు. ఆత్మగౌరవాన్ని స్వాతంత్ర్యాన్ని కలిగి ఉండాలన్నారు. అందరితో కలసి మెలసి మన్ననలను ఇచ్చి పుచ్చుకో మన్నారు.

వారు కేవలం ఆధ్యాత్మికవాదులే కాకుండా కర్మవీరులుకూడా కావడం వల్ల ఈ రెండింటి సమన్వయంతో ఎలాంటిమహత్తరకార్యాలనైనా సాధించగలిగారు. అలాంటి మహనీయులు పుట్టి పెరిగిన ఈ దేశంలో పుట్టిన మనం వారి శక్తి సామర్థ్యాలలో అవగాహనజాత యినా పుణికి పుచ్చుకో గలిగితే అదే పదివేలు.

(మిగతా 8వ కాలంలో)

వర్తమానం...

దేశరక్షణ దృష్ట్యా వ్యవసాయ విధానం

దేశాన్ని పారిశ్రామికంగా పెంపొందించుకొనడానికి ప్రాథమిక చర్య వ్యవసాయ అభివృద్ధి. వ్యావసాయిక దేశమైన భారత దేశంలో ఆ రంగంలో అధికోత్పత్తిని సాధించడం విస్తృత పారిశ్రామిక వ్యవస్థకు సోపానం అవుతుంది. ప్రజాస్వామ్య దేశాలనబడిన అమెరికా - తదితర దేశాలు, కార్మిక నియంత్రణ్యాలనబడే కమ్యూనిస్టు నియంత్రత్వ దేశాలు యీ విషయమును విస్మరించలేదు. కాని కమ్యూనిస్టునియంత్రత్వ దేశాలలో-వ్యవసాయ రంగమును వారి విశ్వాసమైన కమ్యూనిస్టు సిద్ధాంత ఆధారముతో రూపొందించడానికి సంస్కరణలు చేశారు. ఈ వ్యవసాయ కార్యక్రమమును సంస్కరణలు అనేదానికన్నా భూమితోవిప్లవ జాదం అడినారంటే సరిపోతుందేమో. ఇప్పటికీఒకస్థిరమైన ఆచరణ, యోగ్యమైన పథకానికి ఆ దేశాలు వచ్చినట్లు కనపడదు, ఒక నియంత పార్టీ ద్రోహి అని ప్రకటించబడినప్పుడు-ప్రధానంగా వ్యవసాయ రంగంలో సంభవించిన తిరోగమనమునకు కారణం అతడి పాలసీ లేనని చెప్పబడుతూంటుంది అలా ఒకరి నొకరు పదవీ భ్రష్టుల చెయ్యడానికి వ్యవసాయ దుస్థితి పనికి వచ్చిందేగాని - వారి సిద్ధాంతలోపములు- ఊహా పథకాలు యీ దుస్థితికి కారణమనిఅప్పుడప్పుడూ గుర్తించినా, నమ్మకాలపై అవిశ్వాసం ప్రకటిస్తే-

జి. సి. కొండయ్య

(ఎం. ఎల్. ఏ.)

వారు నిర్మించిన అధికార కట్టడం కూడ కాలంలో కూలిపోతుందని వారికి తెలుసు, కావున వారి పంథా నల్లటోపిని చీకటి గదిలో పెడికినట్లయింది.

ఈ విషయమును తెక్కలలో చూచిన వెల్లడవుతుంది. తూర్పు యూరోపియన్ కమ్యూనిస్టు దేశాలలో తిరుగుబాట్లు జరగడం. వ్యవసాయ సంస్కరణలు కొంత సడలించడం సంభవించింది. పరిశ్రమలంగా పోలెండు నే తీసుకుందాము; సమష్టి వ్యవసాయం పేరులో భూమికి ప్రభుత్వం యజమాని అయి - వ్యవసాయకులు కూలీలుగా వుండేవారు. పోలెండులో తిరుగుబాటు కమ్యూనిస్టు నాయకత్వంలో మార్పు తెచ్చింది. మితవాది అనబడిన గోములూకా అధికారానికి వచ్చాడు. ఒకసారి తిరగబడిన పోలెండు-రైతులు గోములూకా సిద్ధాంతములనుసైతం వినలేదు. ఫలితం, వ్యవసాయం బాలారకు వ్యక్తిగతం చెయ్యబడింది. దీని ఫలితంగా ఉత్పత్తి ప్రతి సంవత్సరం పెరుగుదల చూపింది సమష్టి వ్యవసాయంకన్నా 90 వంతులు పంట పెరిగింది. ఇదేకాలంలో రష్యా మొదలు - సమష్టి వ్యవసాయమున్న ఇతర నియంత్రత్వాలలో పంట పెరగ లేదుసరిగదా పడిపోయింది. ఇక చైనా "ముందడుగు" వ్యవసాయ విధానం నిత్యకరువునే ప్రసాదించి పెట్టింది. ప్రపంచ వ్యవసాయ నిపుణుల లెక్కల ప్రకారం చైనా పంట 1959 సంవత్సర స్థాయిని ఇంకా దాటలేదు.

వ్యవసాయ ఉత్పత్తి పడిపోయిన సంవత్సరం సారిశ్రామిక ఉత్పత్తి దెబ్బతినటం గమనార్హం. 1960-61 సం॥లో భారతదేశ వ్యవసాయ ఫలితం 8.1 వంతులు పెరిగింది. కాని 1961-62లో 1.6 మాత్రమే పెరిగింది. ఇదేకాలంలో 1960-61లో 10.5 వంతులు పెరిగిన పారిశ్రామిక ఉత్పత్తి 1961-62 లో 4.8 మాత్రమే పెరిగింది. వ్యవసాయ

జనవాణి

వలంటీరు దళ నిర్మాణ కార్యక్రమంలో ప్రజల సహకారం

ఆర్యా!

రాష్ట్ర వ్యాపితంగా గ్రామీణ వాలంటీరు దళాలు ఏర్పాటు చేయుటకు పథకంతయారుచేసినందుకుప్రభుత్వ నిర్ణయం ఎంతో ఆనందాన్ని కలిగించింది అందు ప్రభుత్వం పాటించనున్న శైక్షణసూత్రవిధానం కూడా కడుసమంజసంగాఉంది. ఈ నెల 24వ తేదీకి దళపతులశిక్షణ పూర్తి చేస్తామని ప్రకటించారు. దళపతులుగా ఎవర్ని తీసుకొంటారు, వారికి ఎటువంటి శిక్షణ యిస్తారు అనే విషయం స్పష్టం చేయలేదు. యన్. సి. సి విద్యార్థులకు శిక్షణనిచ్చు ప్రాంతీయ రక్షణ దళంకు చెందిన మిలిటరీ ఉద్యోగులను కేటాయించి శిక్షణ యిప్పించు చున్నారా? లేక వలంటీరు శిబిరాలునడిపినపూర్వపు మన జాతీయసేవకులే తర్ఫీదుయిస్తున్నారా? యీ విషయాలు స్పష్టంగా ప్రకటించిఉంటే సమంజసంగా ఉండేది

భారతదేశం ఎదుర్కొంటున్న నేటి క్లిష్ట పరిస్థితిలోని తీవ్రత ప్రజల ఆలోచనలో యిప్పటికే పన్నగిలుతున్నట్లు స్పష్టతమౌతుంది. ఎవరి ప్రేరణలేకనే ప్రజలు, ప్రజాసంస్థలూ ఐచ్ఛికంగావాడు చైనాదండయాత్రలు ప్రారంభించినవెంటనే ప్రదర్శించిన ఉత్సాహం, కాతుకం మనం నిలబెట్టలేకపోయాం. దేశరక్షణకోసం ఎందరో యువకులు తమ ప్రాణాలైనా లెక్క చేయమని తమ వేడి రక్తంలో కలాలు తడిపి ప్రభుత్వానికి మహజర్లు పంపారు. అటువంటి దేశభక్తి ప్రపూరితమైన యువజన బృందానికి యీ పథకం, ఎంతో ఉత్సాహాన్ని పులకింపజేస్తుంది.

కాని యీ పథకం అటువంటి యువజన ప్రజా బాహుళ్యాన్ని ఆకర్షించుతూ. వారి ఉత్సాహాన్ని యినుమడింపజేసే ప్రణాళికగా రూపొందాలని ఆశించుచున్నాం. గ్రూపు, పార్టీ రాజకీయాలకు అతీతమైన పథకంగామారాలి లేక పరిషత్తు ఉద్యోగస్థులపై ఆధారపడి, వారి కనుసన్నల దళంగా యీ వలంటీర్లు ఉండు పరిస్థితులు తయారు కాకుండు నట్లు తగు జాగ్రత్తలు తీసుకొనమని నా ప్రార్థన.

అనేక వాలంటీరు శిక్షణ శిబిరాలు నడిపి, యువజన విద్యార్థి ఉద్యమాలను సృష్టించి, వందల వేల మంది యువజనుల్ని తయారుచేసి, అనేక జాతీయ పోరాటాలలో నాయకత్వం వహించిన మాబోటి సేవకులుఉన్నారు, రాష్ట్రస్థాయిలో ఎందరో ఉన్నారు. ఉత్సాహం. ఓపిక కార్యదీక్ష, దేశభక్తితో యిటువంటి కార్యక్రమ బాధ్యతలు స్వీకరించి ప్రభుత్వానికి మా చేత నైన సహకారం యిచ్చి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. వారందరి సహకారం తీసుకొని ప్రభుత్వం యీ కార్యక్రమం జయప్రదం చేయగలదని ఆశించుచున్నాం.

ఇట్లు

వి. యస్. సుందరరావు బావట్ల

విద్యార్థుల శరీర దార్ఢ్యానికి సమగ్ర శిక్షణ కార్యక్రమం

వచ్చే జులైనుండి ప్రవేశపెట్టనున్నట్టు కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ. జనవరి 18

ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకూ చదువుకున్న విద్యార్థుల శరీర దార్ఢ్యాన్ని పెంపొందించే సమగ్ర పథకాన్ని దేశవ్యాప్తంగా వచ్చే జులై నెల నుంచి అమలు జరపాలని కేంద్ర విద్యాశాఖ సంకల్పించింది.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమాన్ని సత్వరమే అమలు జరిపే నిమిత్తం ప్రత్యేక అధ్యాపకుల శిక్షణ త్వరలోనే ప్రారంభం కానున్నట్టు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. యన్. కిర్పాల్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

సమగ్రమైన మారిన వ్యాయామ విద్యా కార్యక్రమంలో వ్యాయామ శిక్షణ, ఎ. సి. సి. జాతీయ క్రమశిక్షణా

(5వ కాలం తరువాయి)

మేధావి వర్గాలస్థితిని కొంతవరకూకూడ గట్టడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్ర రాజధానిలోని కేంద్రం యీ విషయంలో చేసిన కృషి వివరణే పాగుండును. సహృదయతతో నిష్పాక్షికంగా చేసిన విమర్శలకు కూడా సంకుచితత్వాన్నీ, దురుద్దేశాలనూ అంటగట్టడం తప్ప, ఆత్మ పరీక్ష అనేది, నిష్పాక్షిక పరిశీలన అనేది వారికింకా అలవడ లేదు.

* * *

మైత్రభోను అనేది బహుముఖీనమైన యంత్రం. దానిద్వారా ప్రసారం చేయడానికి సృష్టించే రచనా ప్రక్రియలు ప్రత్యేకంగా ఉంటాయి. రంగస్థలం మీద పాడే పాటకూ, దంపుళ్ల పాటకూ, యితర సాహిత్య ప్రక్రియలకూ-అన్నింటికీ మైత్రభోను అనువైన సాధనం అనీ, దానికోసం ప్రత్యేకంగా మలచవలసిన ప్రక్రియలంటూలేవనీ గాఢంగా విశ్వసించి, సంకృష్టిగా తమ పద్ధతులనే అనుసరిస్తూ పోయేవారిని మార్చడం కష్టం. సాధారణ సమయాల్లో నైతే ఏది ఎలానడిచినా ఎవరూ పట్టించుకోరు కాని అత్యవసర పరిస్థితిలో ప్రజా బాహుళ్యానికి సందేశాన్ని అందించవలసిన తరుణంలో కూడా తమరే సర్వజ్ఞుల మనుకుని పాత గాడులలోనే వెళ్లే వారిని చూస్తే కొంత బాధకలుగుతుంది; కాని మార్చేవారెవరు?అంచేతనే నిలయవిద్వాంసులందరూ తలకొక దేశభక్తి గేయమూ ప్రాణి చెక్కభజన సంగీతం సమకూర్చి వినిపించినా, ఓర్చి నినా గత్యంతరం లేదు కనుక వింటున్నాము.

-(గోరా)

'రక్షణ యత్నాలలో రాష్ట్రం వెనుకంజ వేయదు'

ఉయ్యూరులో ప్రణాళికామంత్రి చెన్నారెడ్డి ప్రకటన

విజయవాడ, జనవరి 18

ఆంధ్రప్రదేశ్ రక్షణ సన్నాహాలలో వెనుకంజవేయదని ప్రణాళికల మంత్రి డాక్టర్ యమ్.చెన్నారెడ్డి ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోవున్న ప్రీఎక్సెటెన్షన్ బ్లాకుకు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. అవసరమైతే అభివృద్ధికార్యక్రమాలను కూడా ఆపు చేసి రక్షణ యత్నాలను పటిష్టం చేయటం జరుగుతుందని ఆయన అన్నారు వోట్లకోసం వ్యర్థ వాగ్దానాలుచేసి ప్రజలను మోసగించరాదని మంత్రి పంచాయతీలను హెచ్చరించారు.

రక్షణ కార్యక్రమాల నుద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ స్వచ్ఛందదళాలు ముందుకువచ్చి కృషి జేయాలని అన్నారు. కమ్యూనిస్టుపార్టీ వైఖరిని విమర్శిస్తూ. వారిపట్ల ప్రభుత్వానికి ప్రజలకూ విశ్వాసంకలగాలంటే తమ వైఖరిని వారు మార్చుకోవా లని, అలా చేయనిపక్షంలో రక్షణ కార్యకలాపాలలో వారికి చావు పుండదని ఆయన అన్నారు.

అనవసర ఖర్చులు చేయకుండావుండే అందుకు మంత్రులకు పూల మాలలు, స్వాగత వస్త్రాలు ఇచ్చే తమ పాత అలవాట్లకు స్వస్తిచెప్పాలని పంచాయితీలకు మంత్రి చెప్పారు.

ఈ ఉత్సవానికి ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అంకినీడు త్వరలో 50 లక్షల రూపాయలు రక్షణ నిధికి సేకరించగలమని హామీ ఇచ్చారు. శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం ప్రణాళిక మంత్రికి పుమ్యూర్ బ్లాక్ గ్రామాలలో వసూలు చేసిన రు. 22116లు 11 ఉంగరాలు సమర్పించారు.

శ్రీయుతులు కె. వెంకటేశ్వరావు, వి. రామారావు పి. శివరామకృష్ణరావు ప్రసంగించారు

ప్రణాళిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఉయ్యూరువద్ద గండిగుంట పంచాయతీ వద్ద 20 లక్షల వ్యయంతో కూడిన నీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

ఇక్కడి గ్రామ ప్రజలు రు 1116 రక్షణనిధికి విరాళంగా ఇచ్చారు.

మంథెనలో 'చైనా దురాక్రమణ'పై చర్చాగోష్ఠి

మంథెన జనవరి 18

"స్థానిక ఉలావాపదున్నత పాఠశాల ఆవరణములో మంథెన సమితి ఉపాధ్యాయ సంఘార్పర్యమున" చైనా దురాక్రమణ అనుశీర్షికపై నేటి 14-1-1963 నాడు ఒక చర్చాగోష్ఠి నిర్వహింపబడినది. శ్రీ సయ్యద్ మొహమ్మద్ అజాస్సు రజా జాయిదియం. ఏ. యల్. యల్. యం మున్సిఫ్ మెజిస్ట్రేటు గారి అధ్యక్షతన జరిగిన ఈ గోష్ఠిలో వక్తలుగా శ్రీ ఎం. రాజన్న శ్రీ ప్రభాకర్ అవధాని శ్రీ గీట్ల జనార్దనరెడ్డి శ్రీ ఆర్. కిష్టయ్య. శ్రీ జి. శ్రీరాములు మరియు శ్రీ సి. కిషన్ రావు గారలు పాల్గొ

స్వంత జనరేటింగ్ సెట్లుస్థాపనకు అభ్యంతరం ఉండదు

రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక వాణిజ్య మంత్రి సూచనపట్ల మంత్రి ఏ. సి. సుబ్బారెడ్డి హర్ష ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 18

ఇప్పుడు సంకల్పంలో ఉన్న పథకం ప్రకారం గదివేల కిలోవాట్ల శక్తివంతమైన రెండు జనరేటింగ్ సెట్లను నెలకొల్పడంతో నగరంలో కిడు చ్చక్తి సరఫరా పరిస్థితి చాలానరకు మెరుగుపడగలదని ఆరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాణిజ్యమండలి సమాఖ్య ప్రతినిధి వర్గంతో నేడు చెప్పారు.

ఏప్రిల్ నెలలో యంత్రాలు రాగలవని ఆశిస్తున్నామనీ పరిశ్రమల వ్యయంలో వాటిని నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రాథమిక చర్యలను గైకొంటున్నదనీ శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

సమాఖ్యఅధ్యక్షుడు శ్రీ జయచంద్ లోహుడే శ్రీయుతులు వాసుదేవ నాయక్ శ్రీధర్ వామన్ నాయక్ యస్. వి. అయ్యర్ ధోకర్సిలాల్ కపాడియా, ఎ యం కేల్కర్ యం ఎ. కరీమ్, ఆర్ యం త్రివేది జి. యం. సూరనలతో కూడిన ప్రతినిధి వర్గం గత బుధవారంనాడు మంత్రిని కలసుకొన్నారు.

నగరంలోనూ పరిసర ప్రాంతాలలోను విద్యుచ్ఛక్తి సరఫరాలో ఏర్పడిన తీవ్రకొరతపట్ల ప్రతినిధి వర్గ సభ్యులు ఆందోళన వెలిబుచ్చి, పరిశ్రమల వినియోగానికై స్వంత జనరేటింగ్ సెట్లను నెలకొల్పడానికి ప్రైవేట్ యజమానులకు అనుమతి యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ కొరకు ఆరర్ చేసిన జనరేటింగ్ సెట్లను మరొక రాష్ట్రానికి బదలాయించే విషయమై ప్రభుత్వానికి ఏ విధమైన సమాచారం అందలేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పినట్లు తెలుస్తున్నది.

స్వంత జనరేటింగ్ సెట్లను నెలకొల్పుకొనే నిమిత్తం ప్రయివేటు రంగానికి అనుమతించాలన్న ప్రతిపాదనపట్ల మంత్రి హర్షం వెలిబుచ్చారు. వారివద్ద మిగిలిన విద్యుచ్ఛక్తిని కొనుగోలుచేయటానికి పయితం ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

పరిశ్రమకు సరఫరాచేసే నిమిత్తం విద్యుచ్ఛక్తిని భారీయెత్తున ఉత్పత్తి చేయడానికి జయంతి షిప్పింగ్ కార్పొరేషన్ అనేసంస్థ సంసిద్ధత వెలిబుచ్చినట్లు మంత్రి పేర్కొన్నారని తెలుస్తున్నది. ఈ విషయంలో ఇతరులుకూడా చొరవ కలిగించుకోవడం అభిలషణీయమని అన్నారు.

శ్రీశైలం జలవిద్యుత్పథకం విషయమై సత్వరచర్యలు గైకొనని పక్షంలో, ఆప్రాంతం నాగార్జునసాగర్ డామ్‌క్రింద మునిగిపోయి తదనంతరం ఆ పథకానికి అవకాశమే ఉండదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ఎద్దుబండికింద పడి బాలుని దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 18

నగరంలో జమిస్తాన్‌పూర్ ప్రాంతంలో ఎద్దుబండికింద పడి నాలుగేళ్ళ బాలుడు చనిపోయిన విషాద సంఘటన నేటి ఉదయం సంభవించింది.

ఇదే సందర్భంలో తీవ్రంగా గాయపడిన అతని తల్లిని ఆస్పత్రిలో చేర్పడం జరిగింది.

మిర్యాలగూడెంలో నార్లున సాహితీ సమితి స్థాపన

మిర్యాలగూడెం జనవరి 18

మిర్యాలగూడెంలోని సాహితీపరులు సాహిత్యాభిమానులు సంక్రాంతి నాడు సమావేశమై జాతీయ రక్షణకు అవసరమగు సాహిత్యాన్ని సృష్టించాలనీ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలనీ నిరయించారు. సమావేశానికి హాజరైన వారిలో సర్వశ్రీ డి వి కృష్ణారావు తోట వెంకట్రాది కె. లక్ష్మణరాజు వారణాసి వెంకట నారాయణశాస్త్రి, కె సూర్యారావు జి ఎల్ ఎన్ శాస్త్రి, వి. గోపయ్య శ్రీరామకవచం, పి సర్వేశ్వరరావు, పి. శ్రీరామమూర్తి, పున్నారు కొందరు రచయితలు జాతీయ రక్షణకు సంబంధించిన తమ రచనలను పఠించారు. ఇకముందుగూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటానికి "నాగార్జున సాహితీ సమితి" అనే సంస్థను స్థాపించుకున్నారు దీనికి అధ్యక్షులుగా శ్రీ డి.వి. కృష్ణారావు కార్యదర్శిగా శ్రీ శ్రీరామకవచం సత్యనారాయణ ఎన్నికైనారు.

1963లో రష్యా-భారత సాంస్కృతికి సంబంధాలు

మాస్కో, జనవరి 18 (ఏ ఎఫ్. పి)

రష్యా భారతసాంస్కృతిక సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ ఫిడోర్ అనూఫ్రీఫ్ నేడు మాట్లాడుతూ ఉభయదేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలను దృఢీకరించి విస్తృతపరచడం జరుగుతుందని అన్నారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ సంఘపు 1963 సంవత్సరం కార్యక్రమాన్ని సమీక్షిస్తూ అనేక సోవియట్ చలనచిత్రాలనూ ప్రత్యేకమైన ప్రదర్శనలనూ పుస్తకాలనూ, కరపత్రాలనూ భారతదేశంలోని సాంస్కృతిక కేంద్రాలకూ ఈ సంఘపు ప్రాంతీయ శాఖలకూ పంపడం జరిగిందని శ్రీ ఫిడోర్ అనూఫ్రీఫ్ అన్నారు

మిత్రులైన భారతప్రజల జీవితాన్ని గూర్చి రష్యాలోని పట్టణాలలోనూ గ్రామాలలోనూ వేలకొలది ఉపన్యాసాలను ఏర్పాటు చేశారని వారన్నారు

బ్రిటిష్ సాంకేతిక విద్యా నిపుణుడు డాక్టరు డేగ్లస్ పెగ్గెట్

లండన్ జనవరి 18

బ్రిటిష్ సాంకేతిక విద్యానిపుణుడు డాక్టరు డేగ్లస్ పెగ్గెట్ జనవరి 12 న కలకత్తాకువచ్చారు 20 రోజులు భారతదేశంలో పర్యటించి విశ్వ విద్యాలయాలనూ, సాంకేతిక విద్యా సంస్థలనూ చూస్తారు లండన్‌లోని ఫాటర్సీ ఎన్నికల్ కాలేజి ప్రధానాధ్యాపకుడు డాక్టరు పెగ్గెట్- బ్రిటిష్ సాంకేతిక సహకారశాఖ అభ్యర్థన పై భారతదేశంలో పర్యటిస్తున్నాడు. కలకత్తా స్వాగ్ పూర్, మద్రాస్ ఢిల్లీ రూర్కీ నగర్‌లోని సాంకేతిక విద్యాసంస్థలనూ, విశ్వవిద్యాలయాలనూ చూస్తారు భారతీయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు.

కొలంబో సమావేశం ప్రతిపాదనలు :

చైనా సూచించిన కొన్ని సవరణలు ఇండియాకు ఆమోదయోగ్యంగా లేవు

శ్రీమతి సిరిమావో సింహళ పార్లమెంటరీ పార్టీలో వివరించినట్టు వార్త

కొలంబో, జనవరి 18 (పి. టి. ఐ.)

కొలంబో సమావేశంప్రతిపాదనలకు చైనా కొన్ని సవరణలు సూచించిందని ఈ సవరణలలో కొన్ని ఇండియాకు ఆమోదయోగ్యంగా కనుపించలేదని. సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే పార్లమెంటులో ప్రతిపక్ష పక్షానికి వివరించినట్టు తెలియవస్తున్నది.

ఇది ఇలాఉండగా, కొలంబో సమావేశం ప్రతిపాదనలను ఇండియా చైనాలు అంగీకరించిన పక్షంలో ఉభయదేశాల ప్రధానులమధ్య కొలంబోలో తొలిసమావేశం జరగగలదని ఇక్కడ ఊహాగానాలు వినవస్తున్నవి.

సర్ నార్మన్ కిప్పింగ్ మద్రాసుకు రాక

లండన్, జనవరి 18

బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్యడైరెక్టర్ జనరల్ సర్ కిప్పింగ్ జనవరి 16నుంచి 19 వరకూ మద్రాస్‌లో ఉంటారు. తమ సమాఖ్య సభ్యులైన బ్రిటిష్ పారిశ్రామికులు భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి భారత ప్రభుత్వ అధికారులతో సర్ నార్మన్ చర్చిస్తున్నారు దక్షిణ భారతంలోని బ్రిటిష్ ట్రేడ్ కమిషనర్ మద్రాసులో సర్ నార్మన్ కార్యక్రమం ఏర్పాటుచేశారు,

ఇండియా నేపాల్ స్నేహ సంబంధాలు

మరింత దృఢతరం కాగలవని రక్షణ మంత్రి ఆశాభావం

గోరఖ్‌పూర్, జనవరి 18

ఇండియా నేపాల్ మధ్య చిరకాలం నుండి వున్న స్నేహసంబంధాలు మరింత దృఢతరం కాగలవని ధైర్యస్థైర్యాలకు యావత్తు ప్రపంచంలో వాసికెక్కిన గూర్ఖా సైనికులు ఉభయ దేశాలకు సేవ చేస్తూ ఉండగలరని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆశాభావాన్ని అభివ్యక్తీకరించారు

గూర్ఖా రిక్రూటింగ్ డిపాట్ వద్ద మాజీ సైనికులు రక్షణమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు దానికి సమాధానమిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

గోరఖ్‌పూర్‌లో విద్య పొందుతున్న మాజీ సైనికుల పిల్లలకు హాస్టల్ నిర్మించే విషయమై, మాజీ సైనికులకు తిరిగి ఉద్యోగసౌకర్యాలు కల్పించే విషయమై పరిశీలించగలరని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు

గాలిపటం కోసం దెబ్బలాట

మార్కెటు పోలీసులచే అయిదుగురు వ్యక్తుల అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు జనవరి 18

సంక్రాంతి పండుగనాడు గాలిపటం కోసమని దెబ్బలాడి ఇంటిలోని ఆర్థిముగా ప్రవేశించిన వేరానికి మార్కెటు పోలీసులు అయిదుగురు వ్యక్తులను అరెస్టుచేసి సికింద్రాబాదు అయిదవ సిటీ మెజిస్ట్రేటు శ్రీ పి. రామకృష్ణ సమక్షంలో హాజరు పరచారు మేజిస్ట్రేటు నిందితులను జుడిషియల్ కస్టడికి రిమాండ్ చేశారు.

కొందరు బాలురు గాలిపటం కొనడం తగవులాడు కోవటంతో గొడవ ప్రారంభమైనది నిందితులు కొందరు బాలుర పక్షం చేరటంతో దెబ్బలాట ప్రారంభమైనది. దెబ్బలాడుకున్న ఉభయ పక్షాల పైన పోలీసులు రెండు కేసులు రిజిస్టరు చేశారు. ఈ దోస్తీ సందర్భంలో పోలీసులకు కావలసిన ఉన్నకొందరు వ్యక్తు పరారీలోఉన్నారు

"భూదానభూముల నుండి అక్రమఆక్రమణదారుల తొలగించాలి"

ప్రభుత్వానికి శ్రీ ఉమ్మెత్తల కేశవరావు విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు. జనవరి 18

తెలంగాణాలో సేకరింపబడిన భూదాన భూముల వితరణ పూర్తి చేయడానికి వచ్చేమూడు మాసాలలో కేంద్రీకృత కృషి సలుపడానికి హైదరాబాదు భూదాన భూవితరణ సమితి నిశ్చయించిందని సమితి కన్వీనరు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు తెలియజేశారు.

జాతీయ రక్షణ కృషిలో భాగంగా ఉన్నది.

భూదాన భూముల వితరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆచార్య వినోబా భావే ఆదేశాన్ననుసరించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని శ్రీ ఉమ్మెత్తల కేశవరావు ఆంధ్రభూమి ప్రతినిధితో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

భూదాన కార్యకర్తలు మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలలో మొదట కేంద్రీకరించి వితరణ పూర్తి చేయగలరని శ్రీ కేశవరావు అన్నారు

మహబూబ్ నగర్ జిల్లాలో 50 000ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 25,000 ఎకరాలు భూమి దానంగా అభించింది.గత మాసం నల్లగొండ, ఖమ్మం మహబూబ్ నగర్ జిల్లాలలో మొత్తం 584 ఎకరాలు భూమిహీనులకు పంచిపెట్టడం జరిగిందని శ్రీ కేశవరావు తెలిపారు.

శ్రీ కేశవరావు ఇంకా ఇలా తెలిపారు:

"తెలంగాణాలో భూదానోద్యమం ప్రారంభమైనప్పటినుండి మొత్తం లక్ష 64వేల 645 యకరాలు భూదానంగా అభించినవి అందులో 78 వేల యకరాలు పంపిణీ చేయడం జరిగింది. 30వేల యకరాల భూమిలో కొంత వ్యవసాయ యోగ్యం కానిది; మరికొంత వివాదగ్రస్తమైనదిగానూ ఉన్నది.

భూమి పంపిణీ త్వరితంగా జరుగకపోవడానికి గల కారణాలలో భూదాతలు దానపత్రాలు మాత్రం ఇచ్చి రాజీనామాలు దాఖలు చేయకపోవడం ముఖ్యమైనది.ఈవిధంగా రాజీనామాలు రాని భూమి తెలంగాణా ప్రాంతంలో 10 యకరాలు ఉంటుంది.రాజీనామాలు రాకపోవడం భూమి పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమైన అవరోధంగా

దానంగా వచ్చిన భూమి రక్షిత కౌల్దార్ల ఖజ్జాలో ఉండడం రెండవ ప్రధాన సమస్య. కౌల్దార్ల ఖజ్జాలో ఉన్న భూదాన భూముల విషయంలో సాధ్యమైనంతవరకు అట్టి భూములను భూమిలేని పేదకౌల్దారుకు ఇచ్చివేయటం జరిగింది. భూమిహీనులు కానటువంటి రక్షిత కౌల్దారులున్న పందర్భాలలో దానభూమిలో అరవైశాతం అట్టికౌల్దారుకిచ్చి తక్కిన భూమిని భూమి హీనులైన పేదప్రజలకు పంచిపెట్టడం జరుగుతున్నది. భూకమతాలు మరీ చిన్నచిన్న ఖండాలుగా చీలిపోకుండా చేయడానికి రక్షిత కౌల్దార్లు కొట్లున్నిటిని తనిఖీచేయగా తమఖజ్జాలో ఉన్న భూదాన భూమి నుండి 40శాతం మేరకు తమ స్వంత భూమిగుండి మరెక్కడైనా భూదానం కోసం ప్రత్యామ్నాయంగా ఆస్పదించవచ్చు. అట్టిభూమినే భూవితరణ సమితి పేదలకు పంచియిస్తుంది.

కొన్నిచోట్ల కొందరు వ్యక్తులు భూదాన భూములను అక్రమంగా ఆక్రమించుకొన్నారని సమితికి ఫిర్యాదులు వచ్చినవి - భూదాన భూములను ప్రభుత్వ భూములుగా పరిగణించి అక్రమ ఆక్రమణ దారులను తొలగించి చేయాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

వ్యవసాయ యోగ్యంకాని భూములను గురించికూడా సమితి ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్నది. ఎక్కడ రెండు లేక మూడు వందల యకరాల వరకు ఏక ఖండంగా భూదాన భూమి ఉన్నదో అక్కడ అట్టి భూమి మొత్తాన్ని సమష్టి ప్రయోజనాలకోసం ఉపయోగించడానికి సమితి అట్లే ఉంచుతుంది. అట్టి భూమిలో మొలిచే గడ్డిని సమితి తరఫున వేలంవేసి ఆ మొత్తాని భూదాన భూములు కేటాయించిన వ్యక్తులకు సాధనదానంగాను వ్యవసాయానికి సహాయంగానుసమితిఇస్తుంది.వ్యవసాయ యోగ్యంకాని చిన్నఖండాలను పేదలకు ఇండ్లకోసం ఇవ్వడం జరుగుతుంది."

ఇంతవరకు రాజీనామాలు చేయని భూమి దాతలు వెంటనే రాజీనామాలు ఇవ్వాలని భూవితరణ సమితి కన్వీనరు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు భూదాతలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

నిజాం దానంగా యిచ్చిన 2,400 యకరాల భూమిని ప్రభుత్వం వెంటనే భూవితరణ సమితికి అప్పగించాలని శ్రీ కేశవరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నిజాం దానంగా ఇచ్చిన భూమిలోని కర్ర, కలప యాజమాన్యాన్ని గురించి నిజాంకు ప్రభుత్వానికీ మధ్య వివాదం సాగుతున్నదని, ఆ భూమి ప్రస్తుతం ప్రభుత్వ ఆక్రమణలోనే ఉన్నదనీ, అటవీశాఖ ఆ భూమని తన స్వంత ఆక్రమణ క్రింద ఉంచుకొనదలచిందనీ ఒకవేళ ప్రభుత్వం ఈ దానభూమిని అటవీశాఖ అధీనం క్రిందకి తీసుకోదలచినట్లయితే అంత భూమిని ప్రభుత్వం మరెక్కడైనా వితరణ సమితికి ఇవ్వాలని శ్రీ కేశవరావు ప్రభుత్వాన్ని కోరారు. సక ఖండంగా ఉండే అట్టి భూమిలో భూవితరణ సమితి ఆదర్శ గ్రామాన్ని నెలకొల్పాలని సంకల్పించిందని కూడా ఆయన తెలిపారు.

రాష్ట్రం మొత్తానికి వర్తించగల సమగ్ర భూదాన భూమిజ చట్టాన్ని సత్వరంగా సిద్ధం చేయాలని శ్రీ కేశవరావు ప్రభుత్వాన్ని కోరారు.

గోల్డ్ కంట్రోల్ బోర్డు తొలి సమావేశం

వివిధ చర్యలు అమలుపరచటంలోని సాధక బాధకాలపై ప్రాథమిక చర్చలు

బొంబాయి జనవరి 18(పి టి ఐ)

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోల్డ్‌కంట్రోల్ బోర్డు తొలిసమావేశం నేటిఉదయం ఇక్కడ జరిగింది ఈ బోర్డులో నలుగురు సభ్యులు ఉన్నారు

జనవరి 9న బంగారం కంట్రోలు నిబంధనలను ప్రభుత్వం ప్రకటించింది

ఈబోర్డు నేడు 90 నిముషాలసేపు సమావేశమైనది ఇంతవరకు జరిగిన బంగారం కంట్రోలు నిబంధనల అమలుపై ఈ బోర్డు ప్రాథమిక చర్చ జరిపిందని తెలుస్తున్నది వివిధకంట్రోలు చర్యలను అమలుచేయటంలో ఏర్పడ్డ సాధకబాధకాలను కూడా బోర్డు చర్చించినట్లు భావిస్తున్నారు.

బొంబాయి కలకత్తా. ఢిల్లీలకు చెందిన సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు ఈచర్చలో బోర్డుకు సహకరించారు. ఈ కంట్రోలుకు సంబంధించి దేశవ్యాప్తంగా ఎక్సైజ్ సిబ్బంది చేసిన పనిని బోర్డుకు తెలియజేశారు. రాష్ట్ర సేల్స్‌టాక్స్ చట్టాల క్రింద రిజిస్టరు అయిన సువర్ణకారులు, నగల వర్తకులు బంగారం డీలర్ల దుకాణాలకు వెళ్లి వారిస్వాధీనంలో ఎంత బంగారం వుందో పర్యటించటంలో సహాయం చేస్తున్నారు.

రేపుతిరిగి ప్రారంభమయ్యే బోర్డుసమావేశంలో పాల్గొనేందుకు పూనా బరోడా నుండి కలెక్టర్లు వస్తున్నారు. నేటిఉదయం బోర్డు సమావేశం పరిసమాప్తం అయినవెంటనే, సభ్యులు శ్రీ జి వి. కోటక్ (ప్రముఖ వ్యాపారి) శ్రీ ఎస్. వెంకట్ [సెంట్రల్ రెవిన్యూ] శ్రీ ఎ.బక్షీ కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ[డాక్టర్ ఎస్. పి శర్మ (రిజర్వు బ్యాంక్) రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి భట్టాచార్య ను కలుసుకున్నారు

బనిగండ్ల పాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మదిర, జనవరి 18

ఈ నెల 16వ తేదీ నాటి రాత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం జరపడానికై రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ వై. శివరామ ప్రసాద్ బనిగండ్లపాడుకువచ్చారు. ఖమ్మంజిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన సభ జరిగింది శ్రీ సీలంసిద్ధారెడ్డి మంత్రినిసభ్యులకు పరిచయం చేశారు.

మదిర పంచాయతీ సమితిబ్లాక్ అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావు, జాతీయ రక్షణనిధికి విరివిగా విరాళాలిచ్చి దేశ రక్షణకు తోడ్పడవలసిందిగా సమస్యలకు విజ్ఞప్తిచేశారు.

ఈ నెల 27వ తేదీలోగా ఖమ్మం తరపున 10 లక్ష రూపాయలు నిధి వసూలు చేయడానికి కృషి చేయాలని వారు ఉద్బోధించారు ఖమ్మం జిల్లా కలెక్టర్ సభలో మాట్లాడుతూ. బనిగండ్ల పాడు గ్రామం ఇరుగు పొరుగు గ్రామాలకు కేంద్రం వంటిదని ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పడం అత్యంత అవసరమని అన్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్ సభలో మాట్లాడుతూ, ప్రభుత్వాధికారులతో ప్రజలు సహకరించి పౌకర్యాలను అభివృద్ధి చేసుకోడానికి కృషి చేయాలని ఉద్ఘాటించారు.

బాపట్లలో బంగారం షాపుల తనిఖీ

—*—

కంట్రోల్ నిబంధనల పురస్కరించుకొని అధికారుల చర్య

బాపట్ల, జనవరి 18 [స్వ వి.]

బాపట్ల సర్కిల్ సెంటల్ యక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్.తులసీదాస్ నాయుడు, ఇన్‌స్పెక్టరు శ్రీ కె చలపతిరావు యితర అధికారులు10,11 తేదీలలో బంగారం కంట్రోలు చట్టం కింద బంగారం కంట్రోలు నిబంధనల అమలు గురించి తనిఖీచేయగా 10 మంది లెక్కలు తేలినవి. బాపట్లలో డీలర్లు 11మంది. బంగారం 5159 గ్రాములు. బంగారు ఆభరణాలు 5912 గ్రాములు చీరాలలో డీలర్లు 15 మంది బంగారం 5962 గ్రాములు వేటపాలెంలో 4డీలర్ల వద్ద 805 గ్రాములు.

ప్రతిదినం ఎంతో వ్యాపారం జరిగే యీపట్టణాల్లో బంగారం కొనటంగాని అమ్మటంగాని వారం రోజులుగా పూర్తిగా బంద్ అయిపోయినది. విశ్వకర్మ ఎవివారలు పనులులేకుండా పోతున్నవని ఆందోళన పడుతున్నారు.

తక్కువఖరీదు పుస్తకాల పంపిణీ పథకం

లండన్, జనవరి 18

తక్కువ ఖరీదు పుస్తకాల పథకాన్ని 1961 ప్రారంభంలో బ్రిటిష్ ప్రభుత్వం అమలులోనికి తీసుకువచ్చినది. ఆసియా దేశాలలో అమ్మకానికి ఈపథకం ప్రకారం 10.09000కంటే ఎక్కువ పుస్తకాలు తయారైనవి.

విశ్వవిద్యాలయ పాఠ్య గ్రంథాలు తక్కువధరకు ఈపథకం ప్రకారం లభించుతవి, 70 శిక్షకులున్నపుస్తకాలు ఇంతవరకూతయారైనవి, ఇంకా37శిక్షకులు కలపుస్తకాలు తయారగుతున్నవి,

భారతదేశం, పాకిస్తాన్, శ్రీ లంకలలో అమలు జరుగుతుంది ఈ పథకం.

క్రిందటి సంవత్సరం బ్రిటన్‌లో తయారైన మొత్తం పుస్తకాలలో నూటికి 40వంతులు విదేశాలలో అమ్మకమవుతవని లండన్‌లో ప్రకటితమైనది

చైనా వాణిజ్యంలో తగ్గుదల

న్యూఢిల్లీ, జనవరి 18

కమ్యూనిస్ట్ రాజ్యాలలో చైనా వాణిజ్యం ఇటీవల బాగా దెబ్బతిన్నది. 1958 నుండి 1961 వరకూ మూడు సంవత్సరాలకాలంలో చైనా వాణిజ్యం దాదాపు 40 శాతం పడిపోయింది. ఈ మూడు సంవత్సరాల కాలంలో, ఇతర దేశాలతో చైనా వాణిజ్యం కూడా బాగా పతనోన్ముఖమైంది.

షామీర్‌పేట రేంజిలో తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, జనవరి 18

హైదరాబాదు జిల్లా మేడ్చల్ తాలూకాలోని షామీర్ పేట రేంజిలలో భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు 1963 జనవరి 22వ తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు తుపాకి కాల్పులు అభ్యాసం చేస్తుంది, ఈసందర్భంగా ప్రగామాన్ని ఖాళీచేయనవసరం లేదు. కాల్పుల అభ్యాసం జరుగు సమయంలో మనుషులు కానీ పశువులు కాని ప్రమాదం ప్రాంతంలో ఉండకూడదు. లేదా ప్రవేశించకూడదు, రేంజిలో సైనికాధికార్లు ఉపయోగించిన వస్తువులను ఏటిని ఎవ్వరూ ముట్టకూడదు. ప్రేలని తూటాలు కనిపిస్తే ఎవ్వరూ వాటిని చాకకూడదు. అంతేగాక వాటివద్దకు కూడా వెళ్లకూడదు. ఇలాంటి తూటాలు కన్పించినట్లయితే తక్షణమే అనంగతి గ్రామాధికార్లకు తెలియ జేయాలి. అప్పుడు వారా విషయాన్ని ఆయా పోలీసు స్టేషన్లకు తెలుపుతారు.

కాల్పుల అభ్యాసం మూలంగా ఎవరైనా వ్యక్తులకు గానీ, ఆస్తులకు కానీ ఏమైనా నష్టం సంభవిస్తే నష్టపరిహారం కొరకు నష్టం జరిగిన వారం రోజుల లోపుగా సైనికాధికార్ల వెంట ఉండడానికి పంపబడే రెవిన్యూ అధికారికి దరఖాస్తులు దాఖలుచేయాలి. తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలింపబడవు.

సరిహద్దు రేఖపై దిగువ గ్రామాలున్నాయి:

హుస్నాబాద్ పల్లి, బొమ్రపేట పొన్నాల్, గండిసరసంపల్లి, అంకిరెడ్డి పల్లి, ఉప్పరపల్లి, షామీర్ పేట, అద్రవపల్లి, కేశవాపూర్, ఉడెమర్రి, యార్గిర్ పల్లి, కిషారిగుట్ట, రామలింగంపల్లి,

మద్రాసులో జాన్ మార్ష్

లండన్, జనవరి 18

బ్రిటిష్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ జాన్ మార్ష్ జనవరి 10న మద్రాసుకు వచ్చారు. 14, 15, తేదీలలో కనెమెరా హోటల్‌లోనూ. మద్రాసు విశ్వవిద్యాలయంలోనూ రెండు ఉపన్యాసాలిచ్చారు. జనవరి 10న హైదరాబాద్‌కు వెళ్ళి రెండు రోజులు ఉపన్యాసాలిచ్చారు.



గ్రామీణ వలంటీర్ దళాల పథకంలో సహకార సంఘాలు నిర్వహించాల్సిన పాత్ర

రాష్ట్రాలకు కేంద్ర నూతనాదేశం

న్యూఢిల్లీ, జనవరి 18 (యు. ఎన్. ఐ)

గ్రామాలలో వలంటీర్ సేవాల పథకాన్ని అమలు జరపడంలో సహకార సంస్థలు ప్రధాన పాత్ర వహించడానికి వీలు కల్పించేదుకై వెంటనే తగు చర్యలు గైకొన వలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది.

ప్రస్తుత విపత్కర పరిస్థితి దృష్ట్యా దేశమంతటా గ్రామాలలోప్రజాజీవితాన్ని ఉన్నదశా పాటవాన్ని సమీక్షితం చేయడం ద్వారా స్వవసాయి కోత్పత్తి పెంపొందించడం ఈ పథకం లక్ష్యం. ఈ కార్యక్రమానికి దేశమంతటాతా నెల 26 వ తేదీ నాడు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ పథకం విజయవంతం కావడానికి సహకార సంస్థల సంఘటిత కృషి అత్యంత ప్రధానం అందుచేత వివిధ స్థాయిలలోను సహకార సంస్థలు చర్చించి కార్యక్రమాలనురూపొందించుకోవడం అవసరం.

గ్రామీణ పొదుపు ఉద్యమం, సహకార సంఘాలను పటిష్టం చేయడం వరవతి సాకల్యాన్ని మార్కెటింగ్‌తో సమన్వయ పరచడం సహకార వ్యవసాయం మొదలుగాగల అంశాలకు అత్యంత ప్రాధాన్య మివ్వాలని కేంద్ర సమాజాభివృద్ధి పంచాయతీ రాజ్య మంత్రిత్వ శాఖ ఇదివరకే ఆదేశాలను జారీ చేసింది.

వాడకంచార్ల సహకార సంఘాలు సహకార వ్యవసాయం, సహకార సంఘాల వనరుల పెంపుదల సహకార మార్కెటింగ్ ప్రోసెసింగ్-వీటివిషయమై కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు వేరువేరుగా నాల్గు ఉత్తర్వులను జారీ చేసింది. ఈ వుత్తర్వులను క్రమంగా అమలు జరపడానికి చర్యలు తీసుకోవలసిందని రాష్ట్రప్రభుత్వాలను కోరడమయింది.

ఈ కార్యక్రమం ఎంతో జరూరైనది కావడంవల్ల, కో ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్లతోనూ కోఆపరేటివ్ యూనియన్లు, ఇతర కోఆపరేటివ్ సంస్థల ప్రతినిధులతోనూ చర్చించి గ్రామీణ స్వచ్ఛంద సైనికదళ పథకాన్ని వారికి వివరించి దీనిని అమలుజరపడంలో సహకార సంఘాలపాత్రను గురించి నొక్కి చెప్పవలసిందిగా రాష్ట్రాలలోని సహకార శాఖల కార్యదర్శులను కోరడం జరిగింది. వారు జరిపే ఈదర్శల దృష్ట్యా, ఈపథకాన్ని అమలు జరపడానికి ఒక సవివరమైన కార్యక్రమాన్ని రూపొందించవలసి ఉంటుంది.

ఇదేవిధంగా డివిజన్, జిల్లా, బ్లాకు స్థాయిలలో డెప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంటు రిజిస్ట్రార్లు సహకార వివరధికారులు, సమావేశాలు జరిపి కార్యక్రమాలను రూపొందించ వలసిందిగా సూచించడం జరిగింది.

ఈయేడు ఐదు స్మారక తపాలా బిళ్ళలు జారీచేయాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 18

ఈ సంవత్సరంలో కొన్ని ముఖ్య సంఘటనల సంస్మరణనిమిత్తం ప్రత్యేక తపాలాబిళ్ళలు జారీచేయబడతాయి.

వీటిలో మొదటిది స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవ స్మారక నిమిత్తం ఉద్దేశించిన ప్రత్యేక తపాలా బిళ్ళ ఇది ఈనాళ అమ్మకానికి విడుదల చేయబడింది.

తక్కిన, ప్రత్యేకతపాలా బిళ్ళలు ఇవి:- తుర్బాఘా విమోచనోద్యమం మార్చి 21, రెడ్‌క్రాస్ శతాబ్దిఉత్సవం మే 8, డా॥ అనిబిసెంట్ జయంత్యుత్సవం అక్టోబరు 1, శిశుదినోత్సవం అక్టోబరు 14.

ఈ తపాలాబిళ్ళలు అన్నీకూడా 15 నయాపైసలవిగా ఉంటాయి.

వీటికితోడురతణకృషికిసంబంధించిన కొన్నితపాలాబిళ్లలు కూడాజారీ చేయబడతాయి

లారీ ప్రమాదంలో అయిదుగురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18

లారీ రోడ్డుప్రక్క గుంటలోకి బోల్తాకొట్టిన ఫలితంగా లారీలో పయనిస్తున్న అయిదుగురు వ్యక్తులు చనిపోయారు. మరో ఏడుగురికి గాయాలు తగిలాయి.

హైదరాబాదు-కల్వకుర్తి రోడ్డుపై తుక్కుగూడ గ్రామం సమీపంలో బుధవారం నాటి రాత్రి యీ ప్రమాదం సంభవించింది.

లార్డ్‌గాక్టర్ పర్యటన

లండన్, జనవరి 18

కామన్‌వెల్త్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ అధ్యక్షుడు లార్డ్ గాక్టర్ జనవరి 10న లండన్‌కి వచ్చారు. మంత్రులతోనూ బ్యాంకర్లతోనూ, పారిశ్రామిక వేత్తలతోనూ సంప్రతిస్తారు. తమ సంస్థకు అనుకూల ప్రాజెక్టులలో పీలైనన్నింటిని చూస్తారు జనవరి 30 న డిల్లీకి వెళ్లారు అటు తరువాత కలకత్తా మద్రాసులకు వెళ్తారు.

ఐరోపా విపణి రాజ్యాల మంత్రుల సమావేశం

కొన్ని అంశాలపై ఒప్పందం

లండన్, జనవరి 18

ఐరోపా విపణి రాజ్యాల మంత్రుల సమావేశం నిన్న ప్రారంభమైనది. బ్రస్సెల్స్‌లో విపణి సంస్థల కార్యాలయం విషయంలో సూత్రప్రాయంగా కొన్ని ఒప్పందాలు కుదిరినవి. ఇంతవరకు కుదిరిన ఒప్పందాలకు సంబంధించిన చట్టాల వివరాలను తయారు చేసే పని ప్రారంభించాలనే నిర్ణయం జరిగినది.

విపణి కార్యాలయం సంస్థలలో బ్రిటన్ వోటుకు విపణిలోని ఆదేశమంతటదేశం వోటుకు సమానంగా పరిగణించాలని సూత్రప్రాయంగా అంగీకరించారు. విస్తృత విపణి అధికార భాషలలో ఒకటిగా ఇంగ్లీష్ ఉంటుంది.

విపణి కార్యాలయం సంస్థలలో ఉద్యోగులుగా బ్రిటిష్ పౌరులను తీసుకొనడానికి కూడా సూత్ర ప్రాయంగా అంగీకరించారు.

రోమ్ ఒప్పందం అధికార ఇంగ్లీషు ప్రతిని తయారు చెయ్యాలని నిర్ణయించారు.

ముసాయిని ఇంగ్లీషు ఒప్పందంపై వోటు తీసుకోవాలని నిర్ణయించారు ఈ పద్ధతి సంతృప్తికరంగా కనిపించితే యురేటమ్ ఒప్పందంపట్ల వాటికి కూడా వర్తింప చేస్తారు.

బందరులో త్యాగరాజ ఆరాధనోత్సవం

మచిలీపట్నం, జనవరి 18 (స్వ. వి.)

మచిలీపట్నం శ్రీసరస్వతీ కళా సమితి పక్షాన జిల్లా కాంగ్రెసు కార్యాలయమున్న బ్రహ్మయ్య హాలు ఆవరణలో మూడురోజులు త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం జరిగింది. దీనికి అధ్యక్షత వహిస్తూ గత ఆదివారంనాడు కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. రామకృష్ణచెట్టి త్యాగరాజు, రామదాసు ఇరువురు భక్తి భావ రామోజాన్ని పొందారని మనలోని ప్రతి వ్యక్తీ, ఆదర్శాన్ని ఆచరణలో అనుసరించాలని అన్నారు. భరతుని శ్రీరామ భక్తి అనన్య సాధారణమైనదనీ తెలుపుతూ వారు రామాయణంలో నుండి కొన్ని భక్తుల వర్ణనలను చదివి వినిపించారు.

దీనికి ముందు సమితి అధ్యక్షులు శ్రీ కె. పి. మల్లికార్జునుడు ప్రధాన అతిథికీ, సభికులకూ స్వాగతం తెలిపి సమితి కార్యకలాపాలను వివరించారు. తరువాత "పండిత, పామరకథా హంస" శ్రీ పాతూరి మధుసూదనరావు శ్రీరామపాదుకాపట్టాభిషేకం హరికథ చెప్పారు. సమితికార్యదర్శి శ్రీ వి. ఎన్. నరసింహారావు కృతజ్ఞత తెలిపారు.

ఈనెల 15వ తేదీన సాయంకాలం ప్రసిద్ధ గాయకి కుమారి శ్రీ రంగగోపాలరత్నం పాట కచ్చేరి జరిగింది.

జర్మన్ స్కూళ్ళలో పాఠ్య విషయంగా ఫొటోగ్రఫీ బోధన

మ్యూనిచ్, జనవరి 18(యు.పి.యన్.)

ప్రాథమిక పాఠశాలలో నిర్బంధ పాఠ్య విషయంగా ఫొటోగ్రఫీని గురించి పశ్చిమ జర్మనీ స్కూళ్ళలో ప్రవేశపెట్టారు. ఈ విషయం రెండేళ్ళ వ్యవధిలో చెబుతారు. ఇకముందు బోధనా వృత్తి స్వీకరించే ఉపాధ్యాయులకు ఫోటోగ్రఫీ బోధించేలాగున కెమేరాలు ఉపయోగించి ఫోటోలు తీయడం వంటి విషయాల్లో ప్రత్యేక తర్ఫీదు ఏర్పాట్లు చేసేరు. ఇకప్రతి బడిపిల్లవాని సంచిలోనూ ఒక కెమరా ఉంటుందట

సోంపేట అగ్నిప్రమాద బాధితులకు సహాయం కోసం ప్రభుత్వానికి అభ్యర్థన

సోంపేట, జనవరి 18 (ఉ. వి)

స్థానిక శాసనసభ్యులూ, శాసనసభలోని స్వతంత్రపార్టీ నాయకులూ సర్దార్ గౌతులచ్చన్న, సోంపేట తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బెందిలం రామమూర్తి నాయుడు వెంట అక్కడికివచ్చి ఈ కిందివిధిగా ప్రకటన కావించారు. ఈ నెల 15 వ తేదీన సోంపేటలో గొప్ప అగ్నిప్రమాదం సంభవించి 54 గృహాలు దగ్ధమైనాయి. పడిడ్డలను కుల్చివేయవలసి వచ్చింది. ఆ ప్రమాదంలో బీదకూలీలూ రైతులూ బహు దురదృష్టవంతుల సర్వస్వమూ బుగ్గిఅయిపోయింది. 40 వేల వరకు ఆస్తి నష్టపడిందని అంచనా. ఈ ప్రమాదం రాత్రిపూట జరిగింది. ఈ స్థలం అగ్నిమాపకదళపు స్టేషన్ అధికార క్షేత్రంలోనే చేరిఉన్నప్పటికీ ఏమీ లాభంలేకపోయింది. ఇక్కడి అగ్నిమాపకయంత్రం ఈ నెల 11 వ తేదీన పాలవలసలో జరిగిన అగ్నిప్రమాదమప్పుడు మొట్టమొదటి తడవ ఉపయోగించబడినప్పుడే కెడిపోయి నాలుదివాల నుండి పనిచేయడంలేదు. అందువల్ల పొరుగు ఫైర్ ఇంజన్లు సహాయాన్ని కోరడం జరిగింది. 30 మైళ్ళ దూరాన ఉన్న బర్హాన్‌పూర్‌లోని ఇంజన్ ఒక గంటలోపల ఇక్కడికి చేరింది. 70మైళ్ళ దూరంలోని శ్రీకాకుళం ఫైర్ ఇంజను మధ్యరాత్రి దాటింతర్వాత 1-30 గంటలకు గాని అదిఇక్కడికి రాలేకపోయింది త్రోవలో పడు లెవెల్ క్రాసింగులను దాటిరావలసి వచ్చింది, బర్హాంపూర్ ఫైర్ ఇంజను చేరుకొనే లోపలనే రెండువైపులా పొరుగునఉన్న పడు ఇండ్లను కూలదోసి, నీళ్ళ కడవలను చేతుల్లో పట్టుకొని తక్కిన ఇండ్లపై కాపలా ఉండి ప్రజలే అగ్నిని వ్యాపించకుండా అరికట్టగలిగారు అదృష్టవశాత్తు గాలి వీయకుండా ఉండింది శ్రీకాకుళం నుండి అగ్నిమాపక ఇంజన్ 1-30 గంటలకు చేరుకొనేవరికి ఇండ్లన్నీ కాలిపోయాయి.

1959 ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకు సోంపేట పట్టణంలో వాల్టూ, సోంపేట తాలూకాలో సుమారు ఇరువది ఘోరమైన అగ్నిప్రమాదాలు సంభవించినప్పటికీ స్థానిక అగ్నిమాపక కేంద్రంలో దాని ప్రారంభోత్సవం జరిగినరోజు ప్రజలకు చూపించిన క్రొత్త ఇంజన్‌ను తీసివేసి దాని స్థానంలో ఒక 1945 మాడల్ అరిగిపోయిన పాతఇంజనును ఉంచటంచాలా విచారకరం. ఈ ఇంజను చెడిపోయిందని నాల్గుదివాలకు పూర్వమే అధికారులకు తంతి ద్వారా తెలియజేసినప్పటికీ దాన్ని రిపేరుచేయటానికిగానీ, కొత్త ఇంజన్ను పంపించటానికిగానీ ఏ చర్యలూ తీసికోలేదు. సమాచారమందినవెంటనే సోంపేట తహసీల్దారు బర్హాన్‌పురానికి ట్రంకు టెలిఫోనులో తెలియపరచి ఘటనాస్థళికి వచ్చారు. మరునాటి ఉదయం తహసీల్దారు సిబ్బందితోసహా సర్దార్ లచ్చన్న శ్రీయుతులు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు డి. యెర్రయ్యపీరన్న, బెండలం రామమూర్తినాయుడు, దలియబొండు భీమరావు మున్నగు శాలూకా స్వతంత్రపార్టీ నాయకులవెంట కాలిపోయిన ఇండ్లను మళ్లీ దర్శించారు. ఆ నిమిత్తం జరిగిన నష్టాన్ని లెక్కకట్టి, బాధితులకు బియ్యం పంచిపెట్టారు. సర్దార్ లచ్చన్న ప్రభుత్వానికీవిషయం తంతిద్వారా తెలియపరుస్తూ ప్రమాదం సంభవించిన బీద దురదృష్టవంతులకు తిరిగి పెంకుటిండ్లను కట్టుకొనేందుకు ఋణాలనూ సబ్సిడీనీ అందజేసి శాశ్వత రూపమైన ప్రత్యేక సాహాయ్యం కల్పించాలని కోరారు.

విస్తరణ విద్యపై గోష్ఠి

హైదరాబాదు, జనవరి 18

అమెరికాలోని కన్సాస్ స్టేట్ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో నికింద్రాబాదులోని పెర్సిస్ హోటలులో జనవరి 28, 29వ తేదీలో "విస్తరణ విద్య" అనే విషయంపై గోష్ఠి జరుగుతుంది. భారత అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ దీనిని ఏర్పాటు చేస్తున్నది.

ఈ గోష్ఠికి దిగువ పేరు పొజరవుతారు. డా. ఆర్థర్ డి. వెబెర్, కన్సాస్ స్టేట్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. వెర్నన్, సిలార్సన్ కాంపస్ కోఆర్డినేటర్, డా. రాల్ఫ్ డబ్ల్యు కుమ్మింగ్స్, ఫీల్డ్ డైరెక్టరు, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్, న్యూఢిల్లీ శ్రీ వి. రామచంద్రారావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ కార్యదర్శి. డా. ఎం. క్యూఖాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు, డా. హెచ్. ఎ. రజ్వీ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్, రాజేంద్రనగర్, శ్రీ మైకేల్ గల్లీ, డాక్టర్ డేమ్స్ క్రాన్సే, యు. ఎన్. ఎయిడ్ మిషన్, న్యూఢిల్లీ. డా. వారని ఎల్. ప్రొఫ.

గుండెజబ్బు నివారణకు పావురం కాలేయం

మ్యూనిచ్, జనవరి 18

పావురాల కాలేయంనుండి ఒక విధమైన రసి సీరం సంగ్రహించి గుండె రక్తనాళాలకు వచ్చే జబ్బుకు ఉపయోగిస్తారు. ఇంతకు ముందు నగరాల్లో ఈ పావురాలు చేసే అల్లరిని ఎలా నివారించడమా అని ఆలోచిస్తూ వుంటే అని మానవాళి ప్రయోజనాన్ని నిలబెట్టే వరప్రసాదాన్ని ప్రసాదిస్తున్నాయి.

ఆధునిక గృహశాస్త్రంలో కోయంబత్తూరు కాలేజి శిక్షణ

కోయంబత్తూరు, జనవరి 18

కోయంబత్తూరులోని శ్రీ అవినాశలింగం హోం సైన్సు కాలేజీలో ప్రాథమిక విద్య మొదలు, పోస్టు గ్రాడ్యుయేటు చదువువరకూ నేర్పుతారు. అది చాల గొప్పవిషయం. అలాంటి విస్తృత అవకాశాలు గల కళాశాలలు చాల తక్కువగా కనిపిస్తవి.

ఆ బహుముఖ విద్యాసంస్థను ప్రముఖ విద్యావేత్త శ్రీ అవినాశలింగం చెట్టియార్ అయిదేళ్లనాడు ప్రారంభించారు.

భారతదేశ భావి గృహిణులకుశిక్షణనిచ్చే లక్ష్యంతో స్థాపింపబడిన ఆ కళాశాలలో నర్సరీ, సెకండరీ విశ్వవిద్యాలయ స్థాయిలో శిక్షణలతోబాటు ఉద్యోగాలలో ఉన్నవారికి కూడా శిక్షణఇచ్చే ఏర్పాటు ఉన్నది.

భారతదేశం నలు మూలలమంచే కాక సింహళం నుంచి కూడా విద్యార్థినులు వచ్చి అక్కడ చదువు కొంటున్నారు.

భారత దేశంలో బలవర్ధక ఆహార వినియోగంగురించివి స్తృత పరిశోధనలు చేసి ప్రఖ్యాతిచెందిన డాక్టర్ రాజమ్మాళ్, పి. దేవదాస్ ప్రిన్సిపల్ గాపనిచేస్తున్నారు ఆమె ఇండియా హోంసైన్సు అసోసియేషను ప్రెసిడెంటు కూడా.

భారతావనిలో 80 శాతం గ్రామీణ ప్రాంతమనే విషయం దృష్టిలో పెట్టుకుని శ్రీ అవినాశలింగం చెట్టియార్ కళాశాలలో ఈ విద్య గరపుతున్నారని అమెరికను గృహశాస్త్రకోవిద మిస్ ఎలాయస్ దేవినను చెప్పింది, ఆమె ప్రస్తుతం అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు. ఎస్, ఏ. ఐ. డి.) తరపున సలహాదారిణిగా అక్కడ పనిచేస్తున్నది. అక్కడివిద్యార్థినుల్లో సగానికి పైగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినవారే

గ్రామీణ ప్రాంతాభివృద్ధితోపాటు, ఈ దేశ ప్రజల్లో చాలామంది రోజురోజుకూ మారుతున్నవి స్వత శాస్త్రీయ సాంకేతిక విషయాల దృష్ట్యా ప్రజల జీవన స్థాయిలనూ, గృహిణుల కర్తవ్యాలను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం బాగా అర్థం చేసుకొన్నారు.

గతసంవత్సరంపట్టభద్రులయిన తొలి జట్టు ఎమ్. ఎస్.సి.విద్యార్థినుల పరిశోధన ఇతివృత్తాల్లోఈవాస్తవిక భారతీయ ధోరణి బాగా ద్యోతకమౌతుంది. అలాంటి ఇతివృత్తాల్లో ఈ రెండు కూడా ఉన్నవి. "ఆహారపురుచ్చి తయారు చేసే శాలం, అయ్యేఖరు, దృష్ట్యా వంటలో అల్యూమినియం, స్టెయిలెస్ స్టీల్, ఇత్తడి, మట్టిపాత్రల వ్యత్యాసాల పరిశీలన" "వంటశాలరకుగా పేడ ఉపయోగం",

పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నపూట గోధుమ భోజనం గురించి,ఇంట్లో ఉపవృత్తిగా కోళ్ళ పెంపకం గురించి వివిధ తృణ ధాన్యాల ప్రయోజనాలను గురించి కూడా అక్కడ చదువుకొనసాగుతున్నవి.

భారతీయ గృహ విషయాలకు సంబంధించిన అలాంటి ఆధునిక చదువులను అండర్ గ్రాడ్యుయేట్ తరగతుల్లోనూ ఆ కళాశాలలో బోధిస్తున్నారు. తరగతుల్లో చదువుకున్న విషయాలను ఇళ్ళలో ప్రత్యక్షంగా ఆచరించటం గృహాల పరిశీలనలు, బలవర్ధక ఆహార సంచార ప్రదర్శనలు కొత్త గృహ నిర్వహణ విధానాలకు కూడా అందు ప్రాముఖ్యత నిస్తారు.

గ్రామీణాభివృద్ధికీ, ఉపాధ్యాయులను తయారుచేయటానికీ ఆ కళాశాల శిక్షణ తరగతులను నిర్వహించవలసిందిగా కేంద్ర పరిశుభ్రత మంత్రిత్వశాఖలు మూడు, కోరటంలో పై ఉదహరించిన కార్యక్రమాలు ఎంత ప్రభావంతంగా జరపబడుతున్నవో బాగాఅర్థమవుతుంది ఒక్కొక్క కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకు తాలూకు గృహనిర్వహణశాస్త్ర విభాగాన్ని నిర్వహించేటందుకు ముఖ్య సేవికలకు 10 నెలల పదిమంది రోజులపాటు శిక్షణ నివ్వటంకూడా ఆ కార్యక్రమాలలో ఉన్నది. దీని క్రింద, నాలుగు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సుమారు 300 మంది మహిళలకు శిక్షణనిచ్చారు. పునశ్చరణ తరగతులకు హోంసైన్సు వారిలో గ్రామసేవిక టీచర్లు, సెకండరీ స్కూళ్ళ టీచరు కూడా ఉన్నారు.

ఆ కళాశాలలో బహుముఖ ప్రజ్ఞగల అధ్యాపకులు ఉండటంచేత ఆ కార్యక్రమాలు అలా విజయవంత మవుతున్నవి, విశిష్ట విద్యా కార్యక్రమాన్ని నిర్వహించటమే తమ కళాశాల అడ్మినిస్ట్రేటర్ (ప్రిన్సిపల్ డాక్టర్ దేవదాస్ వెల్లడించింది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయసంస్థ మిస్. దేవదాస్‌ను ఆ కళాశాలలో పని చేయటానికి పంపిందని అక్కడి అధ్యాపక సిబ్బందికి ఉన్నత శిక్షణ ఏర్పాటు చేసిందనీ. 10,000 డాలర్ల (47,500 రూపాయల) లేబరేటరీ పరికరాలు, పుస్తకాలు బహూకరించి ఎంతో సహాయం చేసిందని చెప్పిందామె. ఆ కళాశాల హోం సైన్సు టీచర్లుఇద్దరుప్రస్తుతం అమెరికాలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నత శిక్షణ పొందుతున్నారు. హోమ్ మేనేజ్‌మెంట్ లెక్చరర్ మిస్ వి. లక్ష్మీకాంత అదే యూనివర్సిటీలో పదాదిపాటు చదివి ఎం. ఎస్. డిగ్రీ పొంది ఇటీవలే తిరిగి వచ్చింది.

దక్షిణ భారతదేశం సందర్శించిన ఆలెగెనీ యూనివర్సిటీ వ్యవసాయ బృందంలో మిస్ దేవినను కూడా ఉంది కోయంబత్తూరు కళాశాలలో హోమ్ మేజర్ మెంటు అడ్వయిజరుగా ఆమెగత జూన్ మాసం నుంచి పని చేస్తున్నది అనేక సంవత్సరాలు గృహ శాస్త్రంలో బోధించిన ఆ న్యూయార్కు టీచర్ గృహ ఆర్థిక, వ్యాస రచనలో కూడా అనుభవం సంపాదించింది.

కోయంబత్తూర్ కళాశాలసిబ్బంది, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థినులు, ఉద్యోగం చేస్తూ శిక్షణపొందే వ్యక్తుల విద్యర్థులల్లో ఆమె ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నది.

ఆ కళాశాల బాగా నిర్వహింపబడుతున్నదనీ అక్కడ ఉన్నత స్థాయిలో విద్య బోధింప బడుతున్నదనీ ఆమె ఎంతో మెచ్చుకొన్నది. "ఆ కళాశాల పని చేయటం. ఇతర సంస్థలతో అది సహకరించటం చూస్తుంటే నాకు ముచ్చటగా వున్నది" అన్నదామె.

ముఖ్యంగా ఆహారాలు పుష్టికర పదార్థాల విషయమై అక్కడి, చదువులు నిర్వహింపబడే పథకాలు దేశానికి ఎంత ముఖ్యమైనవో మిస్ దేవినన్ వివరించింది. పుష్టికర ఆహారం చాలినంత లభించని భారతదేశంలో ఆహార ఉత్పత్తికి గల ప్రాముఖ్యత వరిగా ఆహారాన్ని వినియోగించుకోవానికి కూడా ఉంటుందని ఆమె చెల్లడించింది.

మంత్రగత్తె హత్య కేసులో నిందితుల విడుదల

(స్వకీయ విలేఖరి)

అనంతపూర్, జనవరి 18

"1 నుండి 4 దాకా ఉండిన అభియోగపు సాక్షులు వాఙ్మూలాలు అంగీకార యోగ్యంగా లేవు. ఈ సాక్ష్యం అలవ్యంగా ప్రవేశపెట్టినట్టిది. అది అస్వాభావికమూ పరస్పర విరుద్ధమూ ఐనందున వారి సాక్ష్యాన్ని త్రోసి పుచ్చటానికి, నేను సందేహించడంలేదు. 1నుండి 4 దాకా ఉన్న ప్రాసిక్యూషను సాక్షుల వాఙ్మూలాలను త్రోసి పుచ్చిన మీదట నిందితులకు శిక్ష విధించటానికి మరే సాక్ష్యమూ లేదు. ప్రాసిక్యూషనువారు ఆరోపణలను బుజువు పరచనందున నేను నిందితులను విడిచి పుచ్చుచున్నాను"ని అనంతపూర్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్సు జడ్జి శ్రీ ఎం. ఆర్. ఏ. అబ్బారీ తమ తీర్పులో తెలుపుతూ నిందితులు కాపు నీలమ్మ, అచ్చనగారి నారాయణరెడ్డిఅను వారలను గ్రామంలో మంత్రశాలమారిగా చెలామణి అవుతున్న దుర్గమ్మ అనే ఆమెను హత్య చేశారనే నేరారోపణ నుండి విడుదల జేసారు. నిందితులపై భారత శిక్షా స్మృతి 302 సెక్షను క్రింద 34 సెక్షనుతో సహా నేరాన్ని ఆరోపించారు.

ప్రాసిక్యూషను పక్షం ప్రకారం మృతురాలు దుర్గమ్మ బెలుగుప్పగ్రామానికి జెందిన 60 సంవత్సరాల వయస్సు గలిగిన మంత్రకత్తె. ఆమె చేతబడి చేస్తూ ఉండేదట ఏ. నారాయణ రెడ్డి మేన కోడలు ఓ బులమ్మకు అతని భావమునుబట్టి సంజీవరెడ్డితో వివాహం నిశ్చయ మైందనీ, అదిలో ఆమె ఇందుకు అంగీకరించిందనీ, కాని తరువాత మృతురాలు దుర్గమ్మ మంత్రాలు ప్రయోగించి ఆమె పై చేతబడిచేసినందు వల్ల ఆమెకు సంజీవరెడ్డి పై వైముఖ్యం ఏర్పడటమే గాక ఆంజనేయ అనే మరోవ్యక్తి పై ఇష్టం కలిగిందనీ సందేహించారు. ఇందువల్ల రెండవ నిందితు డైన నారాయణ రెడ్డికి హతురాలిపైకినూక పర్వడింపట.

ప్రథమ నిందితురాలు నీలమ్మ ఒకప్పుడు జబ్బుపడినప్పుడు దుర్గమ్మ రు 50-ను పుచ్చుకొన్నదని కానినీలమ్మకు నయం కాలేదనీ దీనిపై నీలమ్మ ఆ పై కాన్ని తిరిగిఇచ్చివేయమని కోరిందట. నీలమ్మ దురహ్మా ఇరుపురూకలహించిన ఫలితంగా. మృతురాలు తాను పొడ్డి రామప్ప అనే వ్యక్తిమండి పైకం తీసికొని తిరిగి ఇచ్చివేస్తానని చెప్పి నీలమ్మను అతని చేనులోనికి తీసికొని వెళ్ళిందట. అక్కడ రామప్ప వారికి కనిపించలేదు. ఇంతలో రెండవ నిందితుడు నీలమ్మను కలిసికొన్నాడట. నీలమ్మకు కోపంవచ్చి మృతురాలు దుర్గమ్మను కట్టెతో కొట్టిన వెంటనే ఆమె పడిపోయిందట.

కొంతకాలంతర్వాత మృతురాలి కుమారుడు ఈ విషయాన్ని తెలుగుప్పగ్రామమున నబుకు తెలియపరచినందున కళ్యాణదుర్గ పోలీసులు దర్యాప్తు జరిపి ఈ కేసులోని నిందితులను అరెస్టు కావించారు.

అభియోక్తల పక్షాన మొత్తం 15 గురు సాక్షులను పరీక్షించారు. వీరిలో 1 నుండి 4 సంఖ్య గలవారు ప్రత్యక్ష సాక్షులు.

మొదటి నిందితురాలి పక్షాన శ్రీయుతులు కె. విరూపాక్షరెడ్డి, టి. నరసింహారెడ్డి అడ్వొకేట్లూ రెండవ నిందితుని పక్షాన శ్రీయుతులు ఏ. వెంకటసామి. సి. లక్ష్మన్నలు వని చేశారు. ప్రాసిక్యూషనుపక్షాన శ్రీ జి వెంకటరెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరైనారు.

రాయచూర్‌లో 7 లక్షల వసూలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాయచూరు, జనవరి 18

రాయచూర్ జిల్లాలో రతణ నిధికి ఏడులక్షల రూపాయలకు పైగా విరాళాలు వసూలైనవి. జనవరి 15 నాటికి ఈ జిల్లాలో రు 7 66,432-54 న.పై. నగదు వసూలైనవి. ఈ సంవత్సరం 252 గ్రాముల బంగారం. 10 బంగారు నగలు. 277 గ్రాముల వెండి వసూలు అయినవి.

ఇక్కడ డిప్యూటీకమీషనర్ ఆఫీసుకు అందిన వివరాలను బట్టి. ఈ జిల్లాలోని మిగతా తాలూకాలకన్న లింగస్‌గూర్ తాలూకా ఎక్కువ విరాళాలు వసూలు చేసింది. మొత్తం రు. 2.66,474-41 న.పై. ఇక్కడ వసూలైనవి. బంగారం సేకరణంలో మాన్వి తాలూకా ఇతర తాలూకాలకన్నా ముందంజ వేసింది మొత్తం 1061-495గాములువసూలైనవి

ఇటీవల వరకు రెండు తాలూకాలే ఒక లక్ష రూపాయలను సేకరించాలన్న లక్ష్యాన్ని అధిగమించాయి. ఒకటి లింగస్‌గూర్ (రు 2 66.474-41న.పై.) రెండవది. కుస్తగి (రు. 1,00,001-68 న.పై.) రాయచూర్ తాలూకాలో సేకరించబడిన మొత్తం విరాళాలు రు. 95,767-20 న. పై. ఇందులో రాయచూర్ పట్టణం నుండే రు. 85 వేలు వసూలైనవి. జిల్లా హెడ్ క్వార్టర్లు, వాణిజ్య కేంద్రం, ప్రత్తి వ్యాపార కేంద్రం ఇక్కడే వుండి నప్పటికీ రాయచూర్‌లో పెద్ద మొత్తం విరాళాలు వసూలు కాలేదు.

ఆయా తాలుకాలు ఇటీవల ఇచ్చిన విరాళాలు. బంగారం (బ్రాకెట్లలో గ్రాములలో పేర్కొన బడింది) ఈ దిగువ పేర్కొనబడింది:

లింగస్‌గూర్ :- రు. 2,66,474-41 (144 గ్రా), కుస్తగి: రు. 1,00,001-68 (61). రాయచూర్: రు. 95,767-20 (81.168), కొప్పల్ రు. 90,928-88 (14 48), ఎల్‌బర్గా: రు. 73,528-35 (820.800), సింధ్‌నూర్: రు. 45,570 -65 న.పై. (95.428), గంగావతి: రు. 40,746-18 (174.941), దియోదర్గ్: రు. 26.561-54(9బంగారు నగలు). మాన్వి: రు. 25,587-00 (1061.495 గ్రా).

ఎం. బి. బి. ఎస్ కాలపరిమితి తగ్గింపునకు మంత్రి సుశీలానయ్యార్ విముఖత

కలకత్తా, జనవరి 18 (యు. యన్. ఐ.)

వైద్యశాస్త్ర కోర్సునుపాలుగున్నర సంవత్సరాలకు తగ్గించాలన్న సూచనను కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టరుసుశీలా నయ్యార్ నేడు నిరసించారు.

స్వల్పకాలంలో ఎక్కువమంది వైద్యులను సిద్ధంచేసేందుకై యల్.సి.యమ్. కోర్సు పరిమితిని కూడా తగ్గించే యోచనకుకూడా ఆమె తమ వ్యతిరేకతను తెలియజేసారు.

యల్. సి. యమ్ వైద్యులు గ్రామ ప్రజలకు సేవచేయగల రన్న వాదాన్ని కూడా ఆమె సమర్థించలేమని పట్టణ ప్రాంతాలలోని ప్రజలకువలె, గ్రామీణ ప్రజలకుకూడా సంపూర్ణమైన శాస్త్ర పరిజ్ఞానంగల వైద్యుల సహాయాన్ని పొందే హక్కు ఉందని ఆమె అన్నారు.

ఏమైనప్పటికీ, వైద్యుల సంఖ్యను పెంచాల్సిన అవసరం దృష్ట్యా, పరీక్షలలో తప్పిన విద్యార్థులకు తరచు ఎక్కువ పరీక్షలనుపెట్టే విషయాన్ని గురించి యూనివర్సిటీ అధికారులతో భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నదని, అన్నారు.

వైద్యశాస్త్రానికి సాంఘికశాస్త్రంతో సంబంధంఉన్నందున, అదిగాక, వైద్యం కళగాను, శాస్త్రంగాను ఉన్నందున, "మానవశాస్త్రం" అభ్యసించిన విద్యార్థులకు వైద్య కోర్సులలో ప్రాధాన్యత కల్పించాలని ఆమె అన్నారు.

భారత వైద్యవిద్య అభివృద్ధి అసోసియేషన్, దానికి అనుబంధించిన యితర ఆరు సంస్థల సంయుక్

చైనా మిత్రద్రోహం పట్ల భారత ప్రజల క్రోధావేశం: ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18 (యు ఎన్.ఐ.)

చైనీస్ దండయాత్ర ఫలితంగా ప్రాతిపదికమైన మూడు విషయాలలో ఇండియా మార్పు చెందినదని ప్రధాని నెహ్రూ ఫ్రెండెన్ బర్గ్‌తో జరిపిన గోష్ఠిలో పేర్కొన్నారు.

ఈ గోష్ఠిని వాషింగ్టన్ డైలీన్యూస్ నేడు ప్రకటించింది.

నూతన క్రోధావేశం, విమాత్న వజ్ర సంకల్పం, కృతజ్ఞతాభావం అనేదే ఆ మార్పులని ప్రధాని నెహ్రూ పేర్కొన్నట్టుగా ఈ పత్రిక పేర్కొన్నది.

"చైనీస్ దండయాత్రపట్ల" క్రోధావేశం ఇప్పటికీ తీవ్రంగానే ఉన్నదనీ "మేము వారిని మిత్రులుగా ఎంచుకోగా వారు విశ్వాస ఘాతకంగా ప్రవర్తించారనే భావన నేడు దేశంలో ఉన్నదని ప్రధాని పేర్కొన్నారు.

"వారితో మాకుగల సరిహద్దు వివాదంలో సైనికపరంగా మేము లొంగి అవమానకరమైన పరిష్కారానికి అంగీకరించరాదనేదే" నూతన వజ్ర సంకల్పమని ప్రధాని అన్నారు.

విపత్కర సమయంలో అడిగినదే తడవుగా అడుగొన్న అమెరికాపట్ల, కొంతవరకు బ్రిటన్ పట్ల కృతజ్ఞతాభావం మూడవ పరిణామమని ప్రధాని అన్నారు.

"మాట లేవిధంగా చెప్పినా చైనా మా పట్ల ఏవిధంగా ప్రవర్తిస్తుందన్న విషయంలో విశ్వాసానికి తావులేనందున" ఆత్మ రక్షణకు ఆహరావాలు సన్నద్ధంగా ఉండాలనే ప్రాతిపదిక దృక్పథంలో ఏమాత్రం సడలింపు ఉండబోదని ప్రధాని అన్నారు.

భారత దేశ తటస్థ విధానంలో ఎట్టి మార్పులేదని ప్రధాని అన్నారు. "వివిధ సందర్భాలలో నిర్భయంగా స్వీయాభిప్రాయ ప్రకటనకు దానివల్లనే ఆస్కారం కలిగింది" అని ప్రధాని తటస్థ విధానాన్ని సమర్థించారు.

కొలంబో ప్రతిపాదనలు

తటస్థరాజ్యాల కొలంబో సమావేశం గురించి ప్రస్తావిస్తూ, ఈ సమావేశంలో సంగతిసందర్భాలను సూక్ష్మంగానైనా పరిశీలించి చూడడం జరగలేదనీ. యుద్ధవిరమణ కొనసాగేటట్లూ ఇండియా, చైనాలు సంప్రదింపులనిమిత్తం సమావేశమయ్యేట్లు చూడడానికి మాత్రమే ఇక్కడ కృషిజరిగిందనీ, ప్రధానమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

చైనా సైన్యాల ఉపసంహరణకు సంబంధించినంతవరకూ, సెప్టెంబరు 8కి పూర్వం నాటి స్థానాలకు తిరిగివెళ్లాలని ఇండియాచేసిన ప్రతిపాదన కూ కొలంబో ప్రతిపాదనలకూమధ్య మొత్తంమీద వ్యత్యాసంలేదని చెప్పవచ్చునేనికూడా శ్రీ నెహ్రూ అన్నట్లు ఆప్రతిక వెల్లడించింది.

అసలువిషయం చైనా సైన్యాలు ఖాళీచేసివెళ్ళిన ప్రాంతాన్ని ఏమి చేయాలిఅన్న దేనని, ఏమైనా ఈ ప్రతిపాదనలను పార్లమెంటుకు నివేదించటానికి తాము సిద్ధంగాఉన్నామని, ఇందువల్ల కొలంబో ప్రతిపాదనలపట్ల తమకుగల వైఖరి ద్యోతకం కాగలదని శ్రీ నెహ్రూ తెలియజేశారు కాని అటు చైనీయులు కొన్ని ఆదనపు ప్రతిపాదనలు చేశారని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:—

కొలంబో ప్రతిపాదనలకు తాము సుముఖమైన వైఖరి ప్రదర్శించినట్లు చైనీయులు చెప్పుకుంటున్నా, వారలాంటి వైఖరి ఎంతమాత్రం ప్రదర్శించలేదని శ్రీ నెహ్రూ ధ్వనించారు. అయితే ఒడంబడిక అంటూ పరైనా కుదిరితే ముందు యుద్ధ విరమణకు సైన్యాల ఉపసంహరణకు సంబంధించిన వివరాలను ఇండియా, చైనాల ప్రతినిధులు తెల్సుకోవలసి వుంటుంది. దీని తరువాత పరిహద్దు వివాదంపై రాయబారాలు జరపవలసి వుంటుంది. ఇది నిజంగా పెద్ద విషయం అన్నారాయన.

పరిహద్దువివాదాన్ని ప్రపంచన్యాయస్థానానికి నివేదించాలన్న తమ సూచనను గురించి ప్రస్తావిస్తూ అందుకు చైనా ఒప్పుకుంటుందా అన్నది అనుమానాస్పదమని ప్రధాన మంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇండియా, పాకిస్తాన్‌ల రాయబారాలు

కాశ్మీర్ వివాదంపై పాకిస్తాన్‌తో రాయబారాల విషయం ప్రస్తావిస్తూ ఇందుకు అటంకాలూ అవధులూ అంటూ ఏమీ లేవనీ రాయబారాలు జరపకూడదనే అంశమంటూ ఏదీ లేనే లేదని శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది.

ఆర్థికాభివృద్ధి

చైనా తెచ్చిపెట్టిన ముప్పువల్ల ఇండియా ఆర్థికాభివృద్ధి విషయంలో 10గేళ్ల పర్యవసానాలను గురించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: ఇప్పుడు కేరళ రక్షణకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఆపవలసి వుంటుంది. అయితే రక్షణ కార్యక్రమాలు సమర్థంగా సాగాలన్నా, దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరచడం అవసరమే అవుతుంది. ఈ రెండూఒకదానికొకటివిరుద్ధంకావు. అభివృద్ధి విషయానికి వస్తే వ్యవసాయానికి, పరిశ్రమలకూ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రెంటికీ కూడా విద్యుత్తు కావాలి. రవాణా సౌకర్యాలు పెంపొందాలి. కాబట్టి దేశ రక్షణ నిమిత్తం ఈ వాలిగింటిని అభివృద్ధి పరచడం అవసరమే. మొత్తం సొమ్ములో 85 శాతం ఈ నాలుగు అంశాలకు కేటాయించబడివుంది. దేశంలో విద్యదుత్పత్తిని కూడా పెంపొందించడం రక్షణ దృష్ట్యా అవసరమేనని కూడా మా అభిప్రాయం".

అమెరికా పాత్ర

ప్రస్తుత పరిస్థితులలో మీ అభిప్రాయంలో అమెరికా నిర్వర్తించ వలసిన పాత్ర ఏమిటి అని ఆ విలేఖరి ప్రశ్నించగా ప్రధానమంత్రి ఇలా సమాధానమిచ్చినట్టు ప్రకటించబడింది. ఆర్థికాభివృద్ధికి సంబంధించినంత వరకూ అమెరికా మాకు బాగానేసహాయంచేస్తోంది. తాము యికముందుకూడా యిలాగా సహాయంచేస్తూ ఉంటామనికూడా అమెరికా మాకు తెలియజేసింది. అయితే ఈ సహాయం ఎంత మేరకు వుంటుందో మాకు తెలియదు.

అమెరికా దీర్ఘకాల సహాయం విషయమై రక్షణమంత్రి శ్రీ చవాన్ ఆశాభంగం వెలిబుచ్చారని దాని విషయమై మీఅభిప్రాయం ఏమిటనీ ఆ విలేఖరి ప్రధాన మంత్రిని అడిగారు. శ్రీ నెహ్రూకు అలాంటి భావమేమీ లేదనీ తనకు ఆయన సమాధానం వల్ల అర్థమైనట్లు కూడా ఆ విలేఖరి తెలియజేశారు. ప్రస్తుతం తనకెలాంటి ఆశాభంగం కలుగదనీ. అక్కడ అమెరికా ప్రభుత్వం కాంగ్రెసు యిలా అలాంటి ఎన్నో చిక్కులను ఎదుర్కోవలసి వుంటుందనీ, ప్రధానమంత్రి అన్నారు.

"మాకొత్త బడ్జెటుసుమారు 6వారాలలో తయారవుతుంది. విదేశీ ద్రవ్యం అవసరాలు పెరిగాయి. వీటిని ఎలా తీర్చుకోవడమా అన్న దే మాకు ముఖ్యంగా ఆందోళన కలిగిస్తోంది. భారత ప్రజలు చాలా బరువు భారాలు మోయవలసి వుంటుందని మాత్రమే చెప్పగలను." అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

లంచం పట్టినందుకు మునిసిపల్ టాక్స్ ఇనస్పెక్టరుపై కేసు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు చెందిన బన్సీలాల్ అపేటాల్స్ ఇనస్పెక్టరు కైరతాబాదు వాస్తవ్యుడైన శ్రీ పి. రామయ్యఅను వ్యక్తి వద్ద ఇంటిపన్ను తగ్గించడానికి 50రూ.ల లంచం పుచ్చుకున్నందుకు అవినీతినిరోధక శాఖవారు యస్. పి. యి కేసు ఎస్పెషల్ జడ్జి సమక్షంలో అతని పైన చార్జిషీటు దాఖలు చేశారు.

నిందితుడు శ్రీ రామయ్యవద్ద లంచం పుచ్చుకొంటూ ఉండగా అవినీతి నిరోధకశాఖ ఇనస్పెక్టర్లు శ్రీ ఉమాశంకర్, శ్రీ నాగేశ్వరావు నిందితుని పట్టుకున్నారు.

15రూ.ల లంచం పట్టాడన్న నేరంపై ఇనస్పెక్టరుపై కేసు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు జనవరి, 18

దక్షిణరైల్వే గుంటూరు వర్క్స్ ఇనస్పెక్టరుగా ఉండిన కె. శ్రీనివాసమూర్తి అనే అతను జాబ్ అనే కళాసీ వద్ద అతని రోజు వారీ వేతనాన్ని రెండు రూ.ల నుండి 2-50 న. పైసల వరకు పెంచినందుకు 15 రూ.లు పుచ్చుకున్నాడన్న నేరంపైన స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్ మెంట్‌వారు యస్.పి. యి కేసుల స్పెషల్ జడ్జి సమక్షంలో చార్జి షీటు దాఖలు చేశారు.

దక్షిణ రైల్వేకు చెందిన నంబూరు రైల్వే స్టేషన్‌లో 62 సం. జులై 24న కళాసివద్ద పైఉద్యోగి 15రూ.లు పుచ్చుకొంటూఉండగా యస్.పి.యికి చెందిన డి యస్.పి. శ్రీ సి. వెంకటాద్రిరెడ్డి పట్టుకున్నారు.

నిందితుని హాజరు పరచటానికి 1963 సం. ఫిబ్రవరి 12కు కేసు విచారణ వాయిదా వేశారు.

యూరప్‌లో పరమాణునౌక నిర్మాణం

హేంబర్గ్, జనవరి 18

కీల్ హాబాల్డ్ నౌకా నిర్మాణ సంస్థ మొదటి పరమాణునౌకను నిర్మించడానికి పూనుకుని పని ప్రారంభించింది. పరమాణునౌకను పరిశోధనలకే గాక నేల బొగ్గు, ఖనిజాలు, ఆహార ద్రవ్యాలు, రవాణా చేయడానికి కూడ ఉపయోగిస్తారు. ఈ పరమాణు నౌక వేగం గంటకు పదిహేనుపాయింట్ డెభై ఐదు నాట్లు ఇక మూడేళ్ళలో జల ప్రవేశం చేయబోతున్న ఈ నౌక పొడవు ఐదు వందల ఏభై తొమ్మిది అడుగులు, దూలము డెభై తొమ్మిదిఅడుగులు ఉంటుంది. లోతు నలభై ఎనిమి అడుగులు నిర్మాణవుఖర్చు ఐదుకోట్లడన్ మార్కులు అవుతుందని అంచనా.

విద్యాపథకాలు దెబ్బతినవు

న్యూఢిల్లీ, జనవరి 18 (పి.టి.ఐ.)

డబ్బుకొరత కారణంగా 1963-64 లో విద్యా కార్యకలాపాలకు భంగం కాబోదు.

ఆరంభంలో కేంద్రరంగంలోవిద్యపై 1963-64 ఖర్చులో కొంత కోత ఉండగలదని భావించడం జరిగింది కాని ఇప్పుడు తెలిసిందేమిటంటే స్వల్ప వర్జుబాట్లు ఉంటాయేతప్ప కోతలు ఉండవు.

శ్రీ చవాన్ ఉద్బోధ

గోరఖ్‌పూర్, జనవరి 17

దేశ శక్తిని పెంపొందించడానికి రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అన్నారు. జాతియావత్తూ ఇందుకు ప్రయత్నించాలని ఆయన అన్నారు. మనం బలహీనంగావుంటే మరోసారి చైనావారు అవకాశమిచ్చిన వాళ్లవుతారని శ్రీ చవాన్ అన్నారు.

గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంఇస్తూ శ్రీచవాన్ పైవిధంగా అన్నారు.

"చైనీస్‌గార్డెన్స్" పేరు మార్పులనిప్రతిపాదన

ప్రత్యామ్నాయ సూచనలపై కార్పొరేషన్‌లో తర్జనభర్జనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18

పబ్లిక్ గార్డెన్స్‌లోని "చైనీస్ గార్డెన్స్" పేరు మార్చి, దానికి హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడైన గోవిందరావు నానక్ పేరు పెట్టవలసిందని ప్రభుత్వాన్ని ఆర్థిస్తూ నగర మునిసిపల్ కార్పొరేషన్ నేడు తీర్మానించింది.

చైనీస్ గార్డెన్సుకు ఏపేరు పెట్టాలనే విషయమై మహమ్మద్ అహమ్మద్ తెచ్చిన ప్రతిపాదనపై తర్జనభర్జనలు జరిగాయి.

అహమ్మద్ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన వెంటనే, గోవిందరావు నానక్ పేరు పెట్టవలసిందిగా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ [illegible] సూచించారు. సోషలిస్టుసభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి పై సూచనకు అత్యంతరం తెలుపుతూ, యిదివరకే గోవిందరావు నానక్ పేరుతో ఒక శాలనీఉందని తెలంగాణా స్వతంత్రోద్యమంలో ప్రముఖపాత్ర వహించిన స్వర్గీయ జమలాపురం కేశవరావు స్మారకచిహ్నాం అంటూ ఏదీలేదని అన్నారు. శ్రీ గోస్వామి ప్రతిపాదనను ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ లక్ష్మీనారాయణ కూడా బలపరచారు.

చైనీస్ గార్డెన్సుకు జమలాపురం కేశవరావు పేరుపెట్టాలని శ్రీగోస్వామి తెచ్చినప్రతిపాదనకు ఇద్దరు మజ్లిస్ సభ్యులు అభ్యంతరం చెప్పారు, కురెషీ బాజీఖాన్ పేరు పెట్టాలని సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ, పీరాజుద్దీన్‌లు సూచించారు.

మీర్జా జమాల్ అహమ్మద్ లేగ్ (ఇండి) తీర్మానాన్ని వ్యతిరేకించారు. చైనీస్ గార్డెన్స్ పేరుమార్పువల్ల కలిగే ప్రయోజనం ఏమీ లేదన్నారు. చైనీయులపట్ల ద్వేషం కూడదని ప్రధాని నెహ్రూ చెప్పారనీ, యీ సమస్యపై లేనిపోని ఆవేశాలకు రావివ్వరాదని లేగ్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పేరుమార్చవలసినదే

డెప్యూటీ మేయర్ శ్రీ జయాచారి తీర్మానాన్ని సమర్థిస్తూ, చైనీస్ గార్డెన్స్ అనే పేరును మార్చవలసిందేనని వక్కాణించారు.

సభ్యులు ఏకగ్రీవంగా ఒక నిర్ణయానికి రావాలని తీర్మానం ప్రవేశపెట్టిన మహమ్మద్ అహమ్మద్ విజ్ఞప్తి చేశారు,

"అయితే మీ తీర్మానాన్ని ఉపసంహరించుకోండి" అని శ్రీ లక్ష్మీనారాయణ అన్నారు.

మహమ్మద్ అహమ్మద్ ప్రతిపాదించిన రూపంలో తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ యర్రం రంగనాయకులు సూచించారు. సవరణలన్నింటినీ ఉపసంహరించుకోవలసిందిగా మేయర్ శ్రీమతి కుముదినీదేవి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

సవరణలను ఓటుకు పెట్టాలని శ్రీగోస్వామి కోరారు. అందుమీదట జరిగిన ఓటింగ్‌లో శ్రీ గోస్వామి, మజ్లిస్ సభ్యులు ప్రతిపాదించిన రెండు సవరణలు వీగిపోయాయి.

గోస్వామి వాకౌట్

గోవిందరావు నానక్ పేరుపెట్టాలనే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించలేదనీ, ఈ విషయంలో మేయర్ రూలింగ్ యివ్వాలని శ్రీ గోస్వామి కోరారు. మేయర్ తరుణాయి చర్చ నియంత్రణ చేపట్టగా, తీర్మానం ఆయకగ్రీవంగా ఆమోదించలేదని అభ్యంతరం చెబుతూ శ్రీగోస్వామి సభనుండి వాకౌట్ చేశారు.

నగరంలో రోడ్లకు పేర్లు

జంటనగరాలలోని అనేక రోడ్లకు వీధులకు కార్పొరేషన్ నేడు పేర్లు నిర్ణయించిందికూడా. సుల్తాన్‌బజార్ గడియార స్తంభం నుండి చాదర్‌ఘాట్ వంతెనవైపు వెళ్ళేరోడ్డుకు "యం. భాగ్యారెడ్డిరోడ్," సికింద్రాబాదులో పబ్లిక్‌లాల్ వీధిమండి బూర్గుల రామకృష్ణరావు పోయే రోడ్డుకు "అశోక్ నగర్ రోడ్డు," మొజంజాహీమార్కెట్ పనివంలోని యూసఫ్ కంపెనీ నుండి ట్రూప్ బజారులోని ఎ. యస్. యస్. ఆఫీసుకుపోయే రోడ్డుకు "జిగర్ రోడ్డు" అని పేర్లు నిర్ణయించారు.

ఘాన్సీ బజార్ ను గాంధీబజారుగా మార్చాలనే ప్రతిపాదన కూడా సభ్యులు ఆమోదించారు.

వనయాపూల్ నుండి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసుకు పోయే రోడ్డుకు "సాలార్‌జంగ్ రోడ్డు" అని నామకరణం చేశారు. జుబిలీ హిల్స్‌కు బంజారా హిల్స్ అని కూడా మార్పు చేయడం జరిగింది.

నగరంలోని నియోజక వర్గాలనుండి అసెంబ్లీకి, పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులను కార్పొరేషన్ ఎక్స్-అఫిషియో సభ్యులుగా పరిగణించాలనే ప్రతిపాదనపై చర్చ జరిపారు. ఈ విషయంలో ఒక నిర్ణయం చేసే ముందు దేశంలోని యితర మునిసిపల్ కార్పొరేషన్లు అనుసరిస్తున్న పద్ధతిని గురించి తెలియ చేయవలసిందని కమిషనర్‌ను కోరారు.

స్పెషల్ కమిటీల సంఖ్యను తగ్గించవలసినదంటూ ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తరువును న్యాయ, కార్మిక వ్యవహారాల ఉపసంఘం పరిశీలనకు నంపడం జరిగింది.

రామకృష్ణ మిషన్‌కు 50వేల గ్రాంటు

వివేకానంద శతజయంతి సందర్భంగా రాష్ట్రప్రభుత్వ హృద్యాయుధం

హైదరాబాదు, జనవరి 18 (పి.టి.ఐ.)

స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రప్రభుత్వం రామకృష్ణ మిషన్‌కు పెట్టుబడి ఖర్చుల క్రింద 50వేల రూపాయలు మంజూరు చేసింది.

నగరంలోని రామకృష్ణపురం ప్రాంతంలో పబ్లిక్ స్కూలు స్థాపనకు ఈ మొత్తాన్ని వినియోగించాలని సంకల్పించారు.

"చైనా మోసపు కబుర్లు నమ్మవద్దు"

శ్రీ అవసరాల రామారావు ఉద్బోధ

రాజమండ్రి, జనవరి 18 [స్వ.వి]

భారతీయ జనసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ అవసరాల రామారావు పత్రికాప్రతినిధులతో సంభాషిస్తూ నిన్న ఉదయం యిలా వ్యాఖ్యానించారు.

"కొలంబో ప్రతిపాదనల పూర్తి వివరాలు వెల్లడికాలేదు. అవి ఎట్లా వున్నా అవిమటుకు అసిన రాజ్యాల సూచనలు మాత్రమే. అవి అంగీకరించినట్లు పెకింగువిస్పష్టంగా ప్రకటించలేదు. నాటి ప్రభావం పెకింగ్ పై ఎట్లు పనిచేసిందో మనకు తెలియదు. ఆ ప్రతిపాదనలు పార్లమెంటు ముందు పరిశీలన కుంచబడినా ఆలోచించవలసిందిలాలావుంది. పెకింగువాటి నామోదించినట్లు లిఖితంగా ఏమీలేదు పరిగణించాముందు సంప్రదింపులు పెకింగుతోనే జరపాలి. మోసంతో వెన్నుపోట్లు పొడిచిన చైనావారి ఆంగీకారమైనా వెల్లడిచేయని ప్రతిపాదనల ప్రాతిపదికగా సంప్రదింపులలో కలియటం మంచిది గాదు. కొలంబో రాజ్యాలు నిజంగా మన శ్రేయస్సుకోరే మిత్రులే అయినా చైనా నుంచి లిఖిత పూర్వకంగా మనకు సంతృప్తికరంగా వుండే ఒప్పందలవుంటే గాని సమాలోచనలకు దిగకూడదు. పార్లమెంటులో మెజార్టీ పార్టీ యీ బాధ్యతను గుర్తుంచుకొని ప్రవర్తించగలదని నిశ్చయిస్తున్నాను. తప్పుటడుగువేసి ప్రజల రాజ్యాల ముందు అపహాస్యం పాలుగావద్దని హెచ్చరిస్తున్నాను."

నటుడుశ్రీనాగేశ్వరరావు రేడియో సంభాషణం

హైదరాబాదు, జనవరి 18

జాతీయ అత్యవసర పరిస్థితిని గురించి సుప్రసిద్ధ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు యీ నెల 20వ తేదీ ఆదివారం రాత్రి 8-0గం. 8-30 గంటల మధ్య ప్రసంగిస్తారు.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ఏ. బి. సిటర్ల పై యీ సంభాషణాన్ని వినవచ్చును.

మాటల మధ్యలో రు. 500ల మాయం

(ఆంధ్రభూమి, ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18

కొత్త పద్ధతిలో జేబు కొట్టి, 500 రూపాయలు కాజేసిన సంఘటన గురువారంనాడు ఫీల్ఖానా ప్రాంతంలో సంభవించింది.

తాను ధరించినటు వంటి చొక్కాలు బజారులో దొరుకుతాయా అని అడిగిన అపరిచిత వ్యక్తి, మాటల మధ్యలో తన వద్దనున్న 500 రూపాయలు కాజేశాడని బై. రామకృష్ణ అనే అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

విదేశాల నుండి రక్షణనిధికి విరాళాలు

ఆస్ట్రియా

న్యూఢిల్లీ, జనవరి 18

ఆస్ట్రియాలో కార్మిక సంఘాల సమాఖ్య వద్దనుంచి ఒక యాంబులెన్సు కారు 270 కిలోల మందులూ, వాంగర్ బిలో అనే ఆస్ట్రియాలోని సుప్రసిద్ధ వ్యాపార సంస్థ వద్ద నుంచి సుమారు రూ. 19,450 లూ భారత రక్షణ నిధికి విరాళంగా అందాయి.

నైజీరియా

నైజీరియాలోని భారతీయులు జాతీయ రక్షణ నిధి రూ 2,73,000 విరాళంగా సంపాదించారు.

మెడిగాస్కర్ నుంచి 58 వేల విరాళాలు

న్యూఢిల్లీ, జనవరి 18

మెడగాస్కర్‌లో ఫుంటున్న భారతీయులు జాతీయ రక్షణ నిధికి రు 58,000 మేలు విరాళాలు పంపించారు.

చైనీకుల [illegible] ఉన్న దుస్తులు కుట్టడానికి అక్కడి భారతీయ దాయాదారి భార్యలు కొంగమంచినికూడా కట్టకుండా ఇందుకోసం ఒక జట్టును ఏర్పాటు చేశారు. వీరి జీతాలు సుమారు 40 ఉన్నదుస్తుల ఎంగ్రీ ఒకదానికి ముడిపడి ఫాగా ఇండియాకు రవాణా చేశారు.

అల్జీరియాతో ట్యూనీషియా తెగతెంపులు

ట్యూనిస్, జనవరి 18 (రాయిటర్)

ట్యూనీషియా అధ్యక్షుడు బోర్గిబా అల్జీరియా నుండి తమ రాయబారిని ఉపసంహరించుకోవడానికి నిర్ణయించుకున్నట్టు ట్యూనీషియన్ వార్తా సంస్థ "టాప్" ఇవాళ ప్రకటించింది.

అధ్యక్షున్ని హతమార్చడానికి కుట్ర పన్నినందుకు మరణశిక్ష విధింపబడిన పదముగ్గురికి అల్జీరియాలో శరణ్యం కల్పించబడిందని అధికారపార్టీ అయిన నియోదస్తూర్ పార్టీ పత్రిక "అల్ అమల్"లో సంపాదకీయ వ్యాసం ప్రచురింపబడిన వెనువెంటనే పైప్రకటన వెలువడింది.

అల్జీరియా, ట్యూనీషియాలమధ్య రాకపోకలు వస్తు సామగ్రి రవాణాల విషయమై సాగుతున్న చర్చలు విఫలమైనాయి. ట్యూనీషియా ప్రతినిధివర్గం తిరిగి వెళ్ళిపోయే యత్నంలోఉంది.

ప్రతిష్టంభనకు కారణాలు రాజకీయమైనవనీ, ఆర్థిక, దౌత్య, పరిహద్దు విషయాలన్నిటిపైనా ఒప్పందాలు కుదిరాయనీ అల్జీరియా అభిజ్ఞవర్గాల వారు తెలిపారు.

విశాఖాలివ్వడంలో ధనికుల వెనుకంజ

శ్రీమతి విజయలక్ష్మి విమర్శ

బొంబాయి, జనవరి 18 (పి.టి.ఐ.)

జాతీయరక్షణనిధికి బొంబాయి నగరం ఆశించినంతగా విరాళాలివ్వనందుకు మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నేడు తమ అసంతృప్తిని ప్రకటించారు.

పేదవారు తమ జీవితావసరాలను తగ్గించుకొని ఉదారంగా విరాళాలు ఇస్తుండగా ధనికులు నిరాశాకరంగా ప్రవర్తించారని ఆమె అన్నారు.

రైల్వేట్రాలీప్రమాదంలో 10 మంది మరణం

ఇండోర్ సమీపంలో జరిగిన దుస్సంఘటనలో మరో పదముగ్గురికి గాయాలు

ఇండోర్, జనవరి 18 (పి. టి. ఐ.)

ఇండోర్-ఖాండ్వా సెక్షన్‌లో పతల్‌పాని రైలు స్టేషన్‌కు మూడుమైళ్ళ దూరంలో, కూలీలను, రైలు గట్టాలను తీసుకుపోతున్న రైల్వేట్రాలీ నేటి మధ్యాహ్నం ఒకసారంగం గోడను ఢీకొన్న ఫలితంగా పదిమంది చనిపోయారు,

మరో పదముగ్గురికి గాయాలు తగిలాయి. వారిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

అసిస్టెంట్ పి డబ్ల్యు. ఇన్స్పెక్టర్ ముగురు గాంగ్‌మెన్, నలుగురుకూలీలు ట్రాలీ నెట్టుతున్న వ్యక్తి, మరొకతను చనిపోయారు.

ప్రమాదం సంభవించినప్పుడు ట్రాలీలో కూలీలతో పాటు, సుమారు 500 మణుగుల బరువు కలిగిన 38 రైలు పట్టాలు ఉన్నాయి.

ప్రమాద స్థలిని పందర్శించిన పి.టి.ఐ విలేఖరి క్రింది విధంగా తెలియ జేస్తున్నాడు:

"గాయాలు తగిలిన పదముగురినీ రైల్వే రిలీఫ్ బ్యాస్‌లో ఇండోర్ తీసుకవచ్చి, ఆస్పత్రిలో చేర్చడం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ నలుగురిలో ఒకరికి కంటిపై బలమైన దెబ్బ తగిలింది. అతను యిప్పటికీ స్పృహతప్పిన పరిస్థితిలో ఉన్నాడు. మిగిలిన ముగ్గురికి అపాయమేమీ లేదు. వారి పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నదని రాత్రి 9-30 గంటలప్పుడు వెలువడిన ప్రకటన పేర్కొంటున్నది.

మృత దేహాలను శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి చేర్చడం జరిగింది."

ఇండోర్ జిల్లాకలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్, రైల్వే పోలీసు సూపరింటెండెంటు పటాటా హుటిని ప్రమాదస్థలికి వెళ్ళారు.

సంగ్రహవార్తలు

బండా: బండాజిల్లాలో గత పదివారాలలో సుమారు నాలుగువేల మందికి మశూచిసోకి కనీసం 500 మంది మరణించారు. బండా పట్టణంలోనే 400 మందికి వ్యాధి సోకగా 28 మంది మరణించారని అధికార వర్గాలవారు తెలిపారు.

* * *

న్యూఢిల్లీ: అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటికీ గత మూడు నెలల కాలంలో దేశంలో కొత్త కంపెనీల స్థాపనలో ఎట్టి తగ్గుదల కానరాలేదని కంపెనీ శాసన పాలనా వ్యవస్థ కార్యదర్శి శ్రీ డి ఎల్. మజుందార్ ఇక్కడ అన్నారు. గత 9 నెలలలో 91 కొత్త కంపెనీలు ప్రారంభమైనాయని ఆయన తెలిపారు.

* * *

కైరో: యెమన్‌లో జరిపిన రిపబ్లిక్ విప్లవానికి భయపడే బ్రిటన్, అరేబియాలు దౌత్యసంబంధాల పునరుద్ధరణకు నిర్ణయించాయని కైరో పత్రికలు వ్యాఖ్యానించినవి.

* * *

టోక్యో: అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ అమెరికన్ కాంగ్రెస్‌లో చేసిన ప్రసంగం దురాక్రమణ దోరణిని యుద్ధ మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్నదని కమ్యూనిస్టు చైనా, ఉత్తరకొరియా శుక్రవారంనాడు విమర్శించాయి.

* * *

మాంటిక్లార్లో: అంతర్జాతీయ చెలి విజన్ ఉత్సవాలలో జపాన్‌కు చెందిన నొబుయో ఐటాబా "దెవ్వరేట్"లో ఆమె పాత్రకుగాను ఉత్తమనటిగా ఎన్నికైనది.

* * *

నొంపెన్: (కంబోడియా): కెకో స్లావేకియా అధ్యక్షుడు అంటోనిన్ నవోత్నీ పతీసమేతంగా కంబోడియాలో ఐదురోజులు అధికార పర్యటన జరపడానికి గాను శుక్రవారంనాడు నొంపెన్ చేరుకున్నారు.

* * *

పీయోల్: కొరియా వాయవ్య కోస్తాలో శుక్రవారంనాడు తీవ్రంగా తీవ్ర గాలివానవచ్చి ఒక పాటుపడవ మునిగిపోగా 91 మంది గల్లంతైనారు. ఒక ప్రయాణీకుడు బయటపడ్డాడు.

* * *

విన్‌సినాటి (ఓహియో): కమ్యూనిస్టుచైనా ఇండియా పైజరిపిన దండయాత్ర తమ దేశానికి తీవ్ర అఘాతాన్ని కలిగించినప్పటికి చైనాను సభ్యదేశాలలో ఒకదానిగా పరిగణించినట్లయితే దాని వైఖరిని మార్పించవచ్చని పూర్వాంవమితిలో భారతప్రతినిధి వర్గానికి సలహాదారుగా పనిచేసిన డాక్టర్ అమియా చక్రవర్తి గురువారంనాడు ఇచ్చటఒకఇంటర్ వ్యూలో అన్నారు.

* * *

కలకత్తా: బెంగాల్ రాష్ట్రంలో చైనీస్ జాతీయుల చర్మకార సంస్థలను జాతీయం చేయాలని ప్రభుత్వం యోచించటంలేదని రాష్ట్రశాసనసభ్యులలో కార్మికమంత్రి శుక్రవారంనాడు ఒక ప్రశ్నకు సమాధానంగాచెప్పారు.

* * *

కలకత్తా:- బెంగాల్ 934 మంది రాజకీయ ఖైదీలు 1962లో రుణాలు, గ్రాంటులకింద 2,58,609 రూపాయలను పొందినట్టు శరణార్థుల సహాయశాఖమంత్రి శ్రీ అభామైతి శుక్రవారంనాడు రాష్ట్రశాసనసభ్యులలో చెప్పారు.

* * *

జకార్తా:- బ్రూనీ బ్రిటిష్ హరానాన్ ఉత్తర బోర్నియోలను వశపరచుకోడానికి యత్నించిన తిరుగుబాటుదార్లకు తోడ్పడడానికి గాను ఇండోనీసియాలో వలంటీర్ దళాలను ఏర్పాటుచేస్తున్నట్టు ప్రభుత్వంర్తసంస్థ అంటార ప్రకటించినది.

* * *

కలకత్తా:- ప్రభుత్వానికి ముందుగా తెలపకుండా కార్మికులను తొలగించడం చట్టవిరుద్ధం చేస్తూ బెంగాల్ ప్రభుత్వం ఒక కొత్తబిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్టు కార్మికమంత్రి శ్రీ అజిత్‌సింగ్ నహార్ శుక్రవారంనాడు అసెంబ్లీలో చెల్లడించారు.

కేంద్ర ప్రణాళికపై త్వరలో తుదినిర్ణయాలు

(1వ పేజీ తరువాయి)

ప్రతిపాదించిన పథకాలు మొత్తంమీద రక్షణ కృషిలో అత్యవసర భాగమని తెలిపారు. ఈ పథకాలలో నూటికి 85 వంతులు తప్ప నిపరిగా రక్షణ యత్నానికి చెందినవి. తక్కిన 15 శాతంకూడా పరోక్షంగా రక్షణ కృషికి సంబంధించినదో లేదా అందులో ఒక భాగ

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

100 కిలోగ్రాములు తూకి

శుక్రవారం 18-1-1963

సన్నబియ్యం కొ:	48-00	55-00
సన్నబియ్యం పా:	60-00	75-00
వరంగల్ సూపర్		
వైన్	80-00	1-00
ముతక బి:	44-00	46-00
అక్కుళ్ళు కొ:	45-00	47-00
అక్కుళ్ళు పా:		
19 కిం బి:	48-00	62-00
24 కిం బి:	64-00	65-00
యం. కె. కె.	62-00	63-00
కుసుమ బి.	49-00	
కుసుమ పా:	58-00	59-00
ధీర్ లోగాలు	62-00	—
కె. 12 బి:	57-00	58-00
తెల్ల తొనలు	55-00	60-00
పట్టి " 2 రకం	29-00	35-00
పట్టి "	34-50	36-5
పసుపు	155-00	178-00
పెద్ద కందులు	43-00	41-60
ఎర్ర కందులు	39-00	40-50
పెసలు	44-00	45-00
మినుములు	59-00	65-00
పెసగలు	48-00	50-00
ఉలవలు	26-00	27-00
తెల్లర	48-00	52-00
మిర్చి	180-00	280-00
పాత చింతపండు	75-00	115-00
కొత్త చింతపండు	75-00	85-00
ఉల్లిగడ్డ	27-00	41-00
గోధుమలు చి:	60-00	72-00
మక్కగోధుమలు		
కుసుమలు	60-00	65-00
నువ్వులు	95-00	115-00
యిలాతి పలుకు		65-00
పెం యిలాతి	65-00	66-00
ఆముదాలు	59-00	60-00
పత్తి గింజలు	36-00	38-00
మూవె	15-25	
పెద్ద కందిపప్పు	70-00	71-00
చిన్న కందిపప్పు	63-00	65-00
మినుప పప్పు	86-00	89-00
పెసర పప్పు	83-00	87-00
పెసగ పప్పు	51-00	60-00
నిరి పెసగ పప్పు	70-00	71-00
లంకపప్పు	47-00	48-00
దనియాలు	33-00	55-00
ఇలాచి	55-00	57-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 18

(బంగారు ధర తెలియరచలేదు)

బులియన్ వెండి రెడి	250-0
10 గ్రాములు	2-25
మూవె గింజలు రెడి	
వేరుసెనగ వెండి	37-12
నిజాం	38-75
కోరమాండల్ రెడి	39-50
మూవె గింజలు [వాయిదా]	
అవిశె పెద్దవి)	33-00
" చిన్నవి	32-00
ఆముదాలు (మద్రాసు)	31-62
" పెదవి	30-50
వేరుసెనగ మూవె	14-5
కొబ్బరి మూవె	30-75
అవిశె "	15-20
ఆముదం (మొదటి రకం	14-20
" (రెండవ రకం)	13-10
పుదీన	113-00
పాదరసం	2450-00
కర్పూరం	16-50
లవంగాలు	310-00
మిరియాలు	145-00
రాగితుక్కు	538-00
సీసం	163-00
తగరం	300-00

అరెస్టయిన పార్టీ సభ్యులను విడుదల చేయాలి

—•—

ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 18

అత్యవసర పరిస్థితి అధికారాలను ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు వ్యతిరేకంగా వినియోగిస్తున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ నిన్న ఆరోపించింది. అరెస్టయినపార్టీ సభ్యులందరినీ విడుదల చేయాలనికూడా కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

ఆకాశవాణి

ఆదివారం 20-1-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 ఇంగ్లీషు లో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 మాతృభాషావళి (విజయవాడ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 చేటి విశేషం 7-20 సంగీత రీతుణ (విజయవాడ నుండి రిలే) 7-30 అమర వాణి 7-45 బంగారిబాయ్; ఖయాల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాద్ బి వరకె 8-45 పిల్లలకు పాటలు 9-00 బచ్చోంకేలియే 9-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-30 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు2-00 వాతావరణ సూచన, 2-10 ప్రాదేశిక సుగం సంగీత్ 2-20 బాల విశోనదం 3-00 తరుణ భారతి యువజనుల కార్యక్రమము 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 నగర వాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 శేర్ కి జ.జాన్ సే: రశీద్ సిద్దిక్ 7-30 ఉర్దూలో వార్తలు7-45 హైదరాబాద్ బి వరకె 8-00 చిత్రసీమ 8-30 భావనా పథంలో భారతదేశం ఇంగ్లీషు కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే 8-40 బంగారి భాయి ఖయాల్ 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ ఇంగ్లీషు కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 9-30 ప్రస్తుతాంశం (ఢిల్లీనుండి రిలే) 9-45 సుగం సంగీత్ 10-00 బంగారిబాయి ఖయాల్ 10-30 ఇంగ్లీషులో వార్తలు 10-35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

89.4 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరకె 7-15 ప్రసార సమాప్తి

30.12 మీ (4990 కిలోసై)

మ-00 హైదరాబాదు ఎ వరకె 8-15 కె. చంద్రమౌళి: గాత్రం, యస్.యస్ శర్మ. వయొలిన్, వి యస్. లక్ష్మీనారాయణ : మృదంగం 9-30 ప్రసార సమాప్తి

12.02 మీ (7140 కిలోసై)

ఉ: 11-30 హైదరాబాద్ ఎ వరకె 3-10 శాస్త్రీయ సంగీతం 3-30 హైదరాబాద్ ఎ వరకె 4-00 ప్రసార సమాప్తి.

6.12 మీ. (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరకె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 హైదరాబాద్ ఎ-వరకె 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాద్య సంగీతం : నిలయ విద్వాంసులు 8-00 హైదరాబాద్ ఎ-వరకె 10-00 సంగీతామృతం 10-30 హైదరాబాద్ ఎ వరకె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 భక్తి రంజని 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత రీతుణ 7-30 అమర వాణి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము 9-00 వార్తలపై వ్యాఖ్య 9-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 భీమ్‌సేన్ జోషి 1-00 మంచాల జగన్నాధరావు. వీణ 1-30 లలిత సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

3-00 తరుణభారతి (హైదరాబాదు నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-00 సాయంకాల ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎస్. పి. బి జగన్నాధాచార్యులు 8-30 ఇమేజ్ ఆఫ్ ఇండియా ఫీచర్ (ఢిల్లీ నుండి రిలే) 8-40 ఎస్. పి. బి జగన్నాధాచార్యులు 9-55 ప్రస్తుతాంశం 9-10 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-30 న్యూటర్స్ ఆఫ్ మూమెంట్ (ఢిల్లీనుండి రిలే) 9-45 లలిత సంగీతం 10-00 మంచాల జగన్నాధరావు : వీణ 10-35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nanda [illegible] L.M.A. [illegible] Gora Sastri.

కృశ్చేవ్ విల్ బ్రాంట్ సమావేశం రద్దు

—•—

బెర్లిన్ మేయర్‌పై క్రిస్టియన్ డెమోక్రాట్ల పతి డిపల్ల తొలి నిర్ణయం మార్పు

పశ్చిమ బెర్లిన్ జనవరి 18(రాయిటర్)

పశ్చిమబెర్లిన్ పాలనా మండలిలోని క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ సభ్యుల పారీతికూల్యం కారణంగా కృశ్చేవ్ కలుసుకొనే సంకల్పాన్ని మేయర్ బ్రాంట్ విరమించినట్టు నిన్న రాత్రి ప్రకటించారు

బెర్లిన్ నగర మధ్యన నిర్మితమైన సరిహద్దుకుడ్యాన్ని దాటివచ్చి తనతో సంభాషణలు జరపవలసిందిగా నగర పశ్చిమ మండలం మేయర్ బ్రాంట్ మతూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో పాల్గొనేనిమిత్తం వచ్చిన రష్యా ప్రధాని కృశ్చేవ్ నిన్న ఆహ్వానించారు.

పశ్చిమజర్మనీ ప్రభుత్వాధినేత అడినోవర్ మ. పశ్చిమ రాజ్యాలవారిని సంప్రదించిన మీదట కృశ్చేవ్ తో సమావేశానికి విల్ బ్రాంట్ అంగీకరించారు.

కాని కృశ్చేవ్ ను కలుసుకొన్న పక్షంలో మిత్రమ పాలక మండలిమంచి పైదొలగగలమని క్రిస్టియన్ డెమోక్రాటిక్ సభ్యులు బెదరించడంతో మేయర్ బ్రాంట్ తన నిర్ణయాన్ని మార్చుకోవలసి వచ్చింది.

తొలి నిర్ణయం ప్రకారం నిన్నటి రాత్రే కమ్యూనిస్టు కూటమి అగ్రనాయకుడు కృశ్చేవ్ కమ్యూనిస్టు వ్యతిరేకులలో అగ్రశేణికి చెందిన మేయర్ బ్రాంట్ మ కలుసుకొని సంభాషించడం జరిగి ఉండేది.

"నేటి రాత్రి రాజాలనని తెలుపడానికి చింతిస్తున్నాను" అని బ్రాంట్ రష్యన్లకు సమాధానం పంపారు

1960 లో ఒకసారి కృశ్చేవ్ ఆహ్వానించగా మేయర్ బ్రాంట్ నిరాకరించారు. కాని ఈసారి కృశ్చేవ్ ను కలుసుకొని తమకున్న "ఆందోళనలను వివరించాలని" సంకల్పించినట్టు బ్రాంట్ పేర్కొన్నారు.

క్రిస్టియన్ డెమోక్రాట్లు మీకు అట్టిమేటం ఇచ్చారా అని ప్రశ్నించగా "దానికి మీరేపేరు పెట్టినా నాకు అభ్యంతరంలేదు కాని జర్మన్ భాషలో దానికి తగువదం ఉన్నది" అని బ్రాంట్ సమాధానం చెప్పారు.

అవదం "బెదరింపేనా" అని ప్రశ్నించగా "తొలి నిర్ణయాన్ని మార్చుకోవలసిందిగా నాపై వత్తిడి జరిగింది"అని బ్రాంట్ వివరించారు.

ఉమ్మడి మార్కెట్ చర్చలు

—•—

ప్రతినిధుల మధ్య అంగీకారం కుదరని పరిస్థితి

బ్రస్సెల్స్ జనవరి 18

బ్రిటన్‌తో చర్చలు కొనసాగింపాలా లేదా అన్న విషయంపై యూరోపియన్ ఉమ్మడిమార్కెట్ దేశాల ప్రతినిధులు నిన్నరాత్రి ఒక అంగీకారానికి రాలేకపోయారు ఉమ్మడిమార్కెట్ చర్చలను తాత్కాలికంగా నిరమించాలని ఫ్రెంచి విదేశాంగ మంత్రి సూచించారు.

కమ్యూనిస్ట్ నాయకుడు శ్రీ పి. జీవానందంమృతి

మదరాసు. జనవరి 18

తమిళనాడ్‌లో కమ్యూనిస్టు పార్టీ సంస్థాపకులలో ఒకరు భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ సమితి సభ్యుడు పి. జీవానందం నేటి ఉదయం ఇక్కడ జనరల్ ఆస్పత్రిలో మరణించారు అయన నిన్నరాత్రి గుండెపోటు వల్ల ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

గోల్డ్ కంట్రోల్ వల్ల 2 లక్షల మంది స్వర్ణకారులకు దెబ్బ

క్విలన్. జనవరి 18 (యు. ఎన్ ఐ)

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన బంగారం కంట్రోలు నిబంధనల ఫలితంగా కేరళలోని విశ్వకర్మ (స్వర్ణకారులు) జాతికి చెందిన రెండు లక్షల మంది సభ్యులు నిరుద్యోగులవుతారని ఈ వర్గానికి చెందిన ప్రతినిధులు ఈ వారారంభంలో ఇక్కడ సమావేశమై గైకొన్న తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ నిబంధనల అమలు వల్ల ఈ వర్గానికి కలుగుతున్న భాధను తగ్గించటానికి గాను బంగారం కంట్రోలు నిబంధనలను వీలైనంతగా సడలించాలని ఈ తీర్మానంలో కేంద్ర ఆర్థిక మంత్రిని బంగారం కంట్రోలు బోర్డును కోరారు.

విశ్వకర్మ వర్గం సభ్యులకు గవర్నమెంటు సర్వీస్‌లో వీలైనంత ఎక్కువగా ఉద్యోగాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సమావేశం మరో తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

"దేశరక్షణకై సమైక్య కృషి చేయాలి"

నిజామాబాద్ పౌరసన్మాన సభలో గవర్నర్ శ్రీనగేశ్ ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు, జనవరి 18

రాష్ట్ర గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్‌కు పట్టణ మునిసిపాలిటీ పక్షాన ఈ నెల 16వ ఘనమైన సన్మానం ఏర్పాటు చేశారు తొలుత మునిసిపల్ కౌన్సిలర్లనందరినీ గవర్నరుకు పరిచయం కావించారు. సమారు ఐదువేల మంది ప్రజలు మనోజ్ఞంగా అలంకరించిన పురమందిరోద్యానంలో సమావేశమైనారు

పట్టణ మునిసిపాలిటీ అధ్యక్షులు స్వాగతపత్రాన్ని చదివి పట్టణ రక్షణ నిధికి గవర్నరుకు 42460-రొక్కాన్నీ. 201 గ్రాముల బంగారాన్నీ 101కంబళ్ళనూ సమర్పించారు.

రాష్ట్ర గవర్నరుజనరల్ శ్రీ నగేశ్ తమ ఉపన్యాసంలో ఇట్లా అన్నారు:

అధ్యక్ష మహాశయా, మిత్రులారా! మీరు నాకిచ్చిన హృదయ పూర్వక స్వాగతానికి నేను కృతజ్ఞుడను మిమ్ములను నేడు కలిసికోగలిగినందుకు నేను సంతోషిస్తున్నాను చెబుకు పంటకు తగిన విధంగా నిటి సరఫరాను ఎక్కువ చేయాలనీ, మునిసిపాలిటీ రోడ్లను బాగు పరచాలనీ, విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలనీఇంకా ఎన్నో ఇతర సౌకర్యాలను కలిగించాలనీ మీమునిసిపాలిటీ కోరింది. వీటిలో కొన్ని ఈ వరకే ప్రభుత్వపు ఆలోచనలో ఉన్నవి. తక్కిన వానిని గూర్చి పరిశీలన జరుపవలసి యున్నది ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో కొన్ని విషయాలకు అధిక ప్రాముఖ్యత నిచ్చుట అవసరమే కాని తప్పనివరి కూడా అవుతున్నది. మీరు తెలిపిన కోరికల్లో కొన్ని చిన్న చిన్న వానికి డబ్బును కేటాయించి నిర్వహించుట మునిసిపాలిటీ వ్యవహారాలకు సంబంధించిన విషయం. మీ మునిసిపాలిటీ పట్టణంలో ఒక స్టేడియంనూ, స్విమ్మింగ్ పూలునూ, నిర్మించాలని సంకల్పించిందని తెలిసికొనినా కానందమైనది. తెలంగాణాలోని పెద్ద మునిసిపాలిటీలో రెండవ స్థానం వహించిన మీ పట్టణ మునిసిపాలిటీలో ఈ సౌకర్యాలుండుట గమనించ తగ్గదే. మీ జిల్లాలోని స్పోర్ట్స్ కౌన్సిల్ నేషనల్ స్పోర్ట్స్ కౌన్సిల్ సక్రియ సహకారంతో అత్యతన భావిలోనే స్టేడియంనూ, స్విమ్మింగుపూల్ నూ నిర్మించగలుగుతుండనే నేను విశ్వసిస్తున్నాను. ఈ యేడు మన ఉత్తర సరిహద్దులో హామీ [illegible] హఠాత్తుగా మన మాళించనట్టి పైనా వారి దాడిని ఎదార్కొనవలసి వచ్చింది. వారిని మనం ఇంతకాలమూ విశ్వసించాము. వారికీ మనకూ రెండువేల యేండ్లకు పైగా స్నేహమూ శాంతీ ఉండినాయి. మన చరిత్రా సంప్రదాయాల ప్రకారం మనం పవిత్రమని భావిస్తూఉన్న హిమాలయ పర్వతాల్లోని వేలకొలది చదరపుమైళ్ల భూభాగంపై ఇటీవల బలవంతంగా దురాక్రమణ జరిపి వారాక్రమించుకొన్న సంగతి మీకు తెలిసినట్టిదే. పైనా వారి ఈ సవాలును ఎదుర్కొనడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని నేను జిల్లాలలో జరిపిన పర్యటన మన జట్టి విశదమై ముఖ్యంగా ఈ రాష్ట్రంలోని మహిళలు నిర్వహించుచున్న కార్యక్రమం వల్ల నేనెక్కువగా ప్రభావితుణ్ణయినాను. రాష్ట్రంలోని మహిళాసంస్థలు అతి ముఖ్యమైన పండే మ కార్యాలకు పూనుకొని చక్కగా నిర్వహించుతున్నారు. ఈ సందర్భంలో నేను వారికి కృతజ్ఞత అర్పించుచున్నాను. జిల్లా సమితుల ప్రజా రక్షణ కమిటీలకూ మునిసిపల్ రక్షణ సంఘాలకూ, నిజామాబాదులోని సహకార సంస్థలకూనా అభినందనలను అందజేస్తున్నాను. ఈ సంస్థలన్నీ ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు తెలియపరచి జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళాలిమ్మని నిర్విరామ ప్రచారం సాగించుతున్నారని కలెక్టర్ వారు తెలిపారు.

విరాళాలకు, బంగారాన్నీ, రత్నాన్నీ దానం చేయడమే గాకుండా మనమింకా ఏమిచేయగల్గుతామన్న దే ఇప్పుడున్న ప్రశ్న అందుకు నేనొక సూచన చేస్తాను మనలోని ప్రతివ్యక్తీ తాను చేసేపని ఎంత అల్పమైనదని భావిస్తూ ఉన్నప్పటికీ పూర్వాధికంకంటే మంచిగా చేయాలి మనం వ్యవసాయం వృత్తిగా ఉన్న వారమైనా, యంత్ర పరిశ్రమల్లో పనిచేసేవారమైనా లేక కార్మికులమైనా కానీ భారత పౌరులమైన మనలోని ప్రతి వ్యక్తీ పైనా వారి కంటే ఉత్తముడుగా నూ, నైపుణ్యవంతుడుగానూ ఉండాలి స్వాతంత్ర్యం లభించిన తరువాతనుండి మన దేశాన్ని బలపరచుకోవడానికి. దేశాన్ని పారిశ్రామికంగా ఆధునిక విధానాలతో తీర్చిదిద్దడానికి ప్రయత్నించుతూనే ఉన్నాము మనకు కావలసిన సర్వపదార్థాలనూ మనకున్న సాధన సంపత్తులతోనే చక్కగా ఉత్పత్తిచేసికొనేందుకు నిర్మాణాలు సాగించాము. ప్రణాళికను రూపొందించుటలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాలకే అత్యంత ప్రాముఖ్యత ఉంటుంది. మనచేశారు.

ప్రణాళికను యుద్ధప్రయత్నాలకు అనుగుణ్యంగా మార్చుకోవలసి ఉంటుంది యుద్ధంలో విజయం సాధించడానికి వీలుగా ప్రణాళికలో కొన్ని సవరింపులు చేసికొన్నప్పటికీ ప్రణాళికను కొనసాగించవలసే ఉన్నది ఆధునిక ఆయుధాలూ, ఆధునిక యుద్ధ తంత్రాలూ మనకు కావలసి యున్నవి ఇందుకొరకు ఉన్నతస్థాయికి చెందిన విద్య అవసరమై యున్నది. చైనాతో మనకున్న 2200 మైళ్ళ సరిహద్దును కాపాడుకొనుట కష్టసాధ్యమైనవిషయం మనమందరము ఏకమై నిలచి నిర్విరామంగా యుద్ధకృషిని సాగించవలసి యున్నది.

ఇది మన జాతికి ఒక పరీక్షాసమయం మనం క్రమశిక్షణతో హానికరవిషయాలను ఎదుర్కొనవాల్సి ఉన్నది మనం సుదీర్ఘంగానూ,ఉధృతంగానూ పోరాడవలసి యున్నది. విజయం లభించేవరకూ ఈ పోరాటం సాగవలసి ఉంటుంది.

ముఖ్యమంత్రితో బాటు నేనుకూడా రక్షణనిధికి ఉదారంగా రొక్కమూ బంగారమూ విరాళ మీయాలని మన పవిత్ర లక్ష్యాన్ని సాధించడంలో తోడ్పడాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేయుచున్నాను. ధైర్యవంతులైన యువకులు తండోపతండాలుగా సాయుధదళాలలో చేరుటకు ముందుకు రావాలని కోరుతున్నాను. క్లిష్ట పరిస్థితిలో దేశరక్షణ చేసికోగల్గుటే కాక ఉత్తమ ఆదర్శవంతులై దేశసేవ చేయాలనే ఆకాంక్ష గల్గిన యువకులకు మన సాయుధ బలాలు అద్భుతమైన అవకాశాలను కలిగించుచున్నవి

ప్రణాళికావనరాలపై ప్రధాని వివరణ

(1 వ పేజీ తరువాయి)

చూడవలసిందే.

ప్రణాళికా పథకాల నిర్వహణ రక్షణకృషిలో ప్రధానాంశం అభివృద్ధి పథకాలలో 80 శాతంవరకు రక్షణ [illegible] 15 [illegible] చేయడానికి రక్షిత కాల్వల్లో [illegible] ఉన్న భూచాన [illegible] 40శాతం మేరకు [illegible] పర్యాడ కర్క డ [illegible] మార్పు [illegible] చేయవచ్చు. అయినా ప్రధానమొత్తంమీద రక్షణ కృషికి ప్రధానంగా పరమైనదిగా ఉంది.

రక్షణ అభివృద్ధి రెండు వేర్వేరు అంశాలైనట్టు రక్షణవ్యయం, అభివృద్ధి వ్యయం అని విడమర్చి చూడటం సమంజసంకాదు.

ప్రణాళికలో పొందుపరచిన పరిశ్రమలలో చాలావు అన్నీ రక్షణకు అవసరమైనవే అట్లే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, రవాణాకూడా. వ్యవసాయం విద్య మున్నగునవన్నీ రక్షణ కృషిలో అవినాభావ సంబంధంగలవే - కాబట్టి ఏ విధంగా చూసినా ప్రణాళికనువదలుకోవడానికి వీలులేదు

ఇటు రక్షణభారం,అటు ప్రణాళికా భారం- కలిసి దేశంపైన ఆర్థికంగా భారం అధికమవుతున్న మాట నిజమే. దేశం భారాన్ని మోయడానికి ఒక పరిమితి ఉన్నదని అనవచ్చు. అయినా జాతి ఈనాడు నిలద్రొక్కు కోవడానికి ప్రయత్నిస్తున్నది కాబట్టి మనం శక్తివంచన లేకుండా కృషిచేయాలి. దేశరక్షణకోసం ప్రజలు బాధపడక తప్పదు ఎంతో మంది దేశంకోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు.

విదేశాలనుండి సహాయం తీసుకోవడానికి నామట్టుకు నాకు ప్రతికూలాభిప్రాయమేలేదు. కాని మనం మన భారం యావత్తునూ భరించడానికి సర్వప్రయత్నాలనూ సాగిస్తున్నప్పుడే విదేశాలనుండి సహాయం తీసుకోవడం న్యాయంగా ఉంటుంది.

మనం శక్తివంచనలేకుండా కృషి చేస్తూన్నామని వారు గమనించి మనకు బాధాకరమైనప్పుడుఅధికోత్సాహంతో ఉదారంగా సహాయం చేయడానికి ముందుకు వస్తారు.

రక్షణ సన్నాహాలుపేర 1941-42లో ఇంగ్లండ్‌లో చేసిన జాతీయనిర్మాణ పనులుచేయడం కేవలం మూర్ఖత్వం విమానదాడులవల్ల ప్రమాదాన్నెదుర్కొనడానికి కందకాలు తవ్వడానికయ్యే వ్యయంకంటే విమానాలు కొనడానికయ్యే వ్యయం తక్కువ"

ప్రధాని తమ ప్రసంగం సందర్భంలో జాతీయసైన్యం మంత్రిత్వశాఖ అమలు పరుస్తున్న గ్రామీణపంటిరు దళాల నిర్మాణ పథకాన్ని ప్రత్యేకంగాప్రశంసించారు

వాషింగ్‌టన్, జనవరి 18

నాటోసంస్థకు తమ దేశాలు సహాయంచేసే అధ్వాయుధాల మామూలు అయుధాల ఆధునికీకరణ అవశ్యకత ఎంతైనా ఉన్నదని అమెరికా అధ్యక్షుడు ఇటలీ ప్రధాని ఫన్, ఫాని విన్న పరస్పరం అంగీకరిస్తూ ఒక ప్రకటన చేశారు.

'కటాంగా అధ్యక్షుడు షోంబేను అరెస్టు చేయాలి'

సమితికి ఘనాప్రధాని ఎన్‌క్రూమా అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి జనవరి 18

కటాంగా అధ్యక్షుడు షోంబేను అరెస్టుచేసి 1961 జనవరిలో కాంగో ప్రథమ ప్రధాని పాట్రిస్ లుమంబాను హత్యచేసినందుకు ఆయనపై విచారణ జరపాలని ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రూమా నిన్న ఐక్యరాజ్యసమితిని అభ్యర్థించారు.

షోంబే చివరి కంచుకోట అయిన కాల్వేజీలోనికి సమితి దళాలను శాంతియుతంగా ప్రవేశింపజేయటానికి షోంబేతో సమితి అధికారులు సంభాషణలు జరుపుతుండగా ఎన్‌క్రూమా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు వ్రాసిన లేఖ అందినది.

షోంబేకుగానీ, ఆయన మంత్రులకు గానీ కేంద్ర కాంగోప్రభుత్వం ఎట్టి క్షమాభిక్ష పెట్టరాదని ప్రధాని నిరిల్లా అదేలాను ఉథాంట్ హెచ్చరించాలని ఉథాంట్‌కు వ్రాసిన లేఖలో ఎన్‌క్రూమా విజ్ఞప్తిచేశారు.

ఈ విషయమై అదేలానుండి ఉథాంట్‌కు జాబ్దానం కూడా అందినదని తెలుస్తున్నది లుమంబాను హత్యచేయడంలో షోంబేకు, ఆయన ఇద్దరు మంత్రులకు ప్రత్యక్షంగా సంబంధం వున్నట్టు సమితి కమిషన్ పేర్కొన్నదని ఎన్‌క్రూమా తెలియజేశారు.

న్యాయమంత్రి అటార్నీజనరల్ పదవుల విలీనం సమస్య

రాజ్యాంగసవరణ ప్రతిపాదనకు రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ల సంఘం వ్యతిరేకత

హైద్రాబాద్, జనవరి 18 (సి. టి. ఐ.)

న్యాయశాఖామంత్రి అటార్నీ జనరల్ పదవిని నిర్వహించేందుకు వీలు కల్పించే దృష్ట్యా రాజ్యాంగంలోని 76 సెక్షన్‌ను సవరించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఒక తీర్మానం చేసింది.

జనవరి 16న సమావేశమైన సర్వసభ్య సంఘం ఈ తీర్మానాన్ని ఆమోదించింది. రాజకీయంగా, పార్టీ విషయంగా ఎట్టి సంబంధంలేని ప్రముఖ న్యాయవాది స్వేచ్ఛగా ఇచ్చే సలహాను భారత ప్రభుత్వం స్వీకరించకుండా చేస్తుందని తీర్మానంలో పేర్కొన్నారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణమూర్తి ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

భారత సైనికులకు బ్రిటన్ నుండి ఉన్ని

లండన్, జనవరి 18

అంతర్జాతీయ ఉన్ని సంఘం కార్యాలయం నుంచి 200 పౌన్ల ఉన్ని భారత సైనికుల సంక్షేమనిధికి విరాళంగా వచ్చినది. వచ్చేవెలలో ఇంకొక 100పౌన్ల ఉన్నివస్తుంది. ఇవి ఆంట పోగుల ఉన్ని.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో కృశ్చేవ్ పైచేయి

తూర్పుబెర్లిన్, జనవరి 18

ఒక వైపున తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ మహాసభలు సాగుతూ ఉండగా తమ తమ వాదాలకు ప్రతినిధులను సుముఖత చేసుకోవడానికి రష్యా చైనాలు తెరవెనుక సన్నాహాలు సాగిస్తూనే ఉన్నవి. పోలెండు కమ్యూనిస్టు నాయకుడు గోములాకా నిన్నటిదినం కృశ్చేవ్ పై ఖరని పూర్తిగా సమర్థిస్తూ మాట్లాడారు, చైనీస్ ప్రతినిధులు తమ అభిప్రాయాలను ప్రతినిధులకు సవ్వ చెప్పడానికి ఉద్యత యత్నం చేస్తున్నారు

జాతీయరక్షణనిధి సహాయార్థ పి అండ్ టి జాతీయరక్షణ నిధి సంఘం

1963 జనవరి 20వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు

రవీంద్ర భారతి

(నేషనల్ థియేటర్ లో)

"వైజ్ఞానిక ప్రదర్శనలు"

[సంగీత, నృత్య, నాటక కార్యక్రమాలు]

సమర్పిస్తుంది

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

గౌ॥ శ్రీ పి చంద్రారెడి ప్రధాన అతిథిగా ఉంటారు

నృత్యం :- నాట్యకళామయూరి కుమారి రాణి (సినీతార-స్వర్ణగిరి)
నాటకం :- "ధనక్" (హిందుస్థానీ)
రచన: శ్రీ అజహర్ అన్వర్
(సమర్పణ: ఫెమస్ కల్చరల్ సొసైటీ)
సంగీతం :- శ్రీ చిత్తరంజన్ (ప్లేబాక్ గాయకుడు)
శ్రీ ఎస్. వి. గోవిందాచారి (రేడియో ఆర్టిస్టు)
తెలుగు :- శ్రీమతి వి. వసంత ,,
శ్రీమతి ఎస్. విజయలక్ష్మి ,,
సంగీతం :- శ్రీమతి ఖమర్ జహాన్ (గెస్ట్ ఆర్టిస్టు)
ఉరుదూ - శ్రీ భాజామహమూద్ బేగ్
శ్రీ అబిద్ హుసేన్ ముస్సీ, శ్రీ ఎం. ఎ. సత్తార్.
(రేడియో ఆర్టిస్టులు)

ప్రవేశానికి టిక్కెటు రేట్లు-:

రూ. 20, 10, 5, 3, 2.

కెనరా బ్యాంకు

ప్రత్యేక బ్రాంచి - ప్రచార పవిలియన్

కెనరా బ్యాంకు వారి ప్రత్యేక బ్రాంచి-ప్రచార పవిలియన్ లో నిర్వహించబడుతున్న "డబ్బును ఊహించండి" అనే పోటీలో పాల్గొని బహుమతిని పొందండి ప్రవేశ రుసుము లేదు. మీకు ఉత్సాహం కలుగుతుంది. చాలా సులభం. ఆకర్షణీయమైన నీడు బహుమతులు ఇవ్వబడుతాయి. మీ కుటుంబంతోను, మిత్రులతోను హైదరాబాదులో జరుగుతున్న 1963-అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో కెనరా బ్యాంకు పవిలియన్‌ను సందర్శించండి.

పరిశ్రమలకు ఋణాలు

(ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే)

రు. 10,000 మొదలు రు. 20,00,000వరకు

* ఉత్పత్తిదార్లకు * నిల్వచేసేవారికి * విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి * గనుల త్రవ్వకానికి * హోటల్స్‌నడిపే వారిక